# వనమంతా జనం

-ఘనంగా కార్తీకమాస వన భోజనాలు



వనాలన్ని జనాలతో నిండి పోయాయి. కార్తీక మాసం చివరి ఆదివారం కావడంతో ప్రజలు కార్తీక మాస వన భోజనాలకు వెళ్లారు. వివిధ కుల సంఘాలు, సంస్థలు వన భోజన కార్యక్రమాలను నిర్వహించాయి. ఈ వన భోజన కార్యక్రమాల సందర్భంగా ప్రత్యేక కళా రూపాలను, సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు. రాజకీయ నాయకులతో పాటు వివిధ రంగాల ప్రముఖులు ఈ కార్యక్రమాలకు హాజరయ్యారు.

-ప్రజాపక్షం/ఖమ్మం

లోపలి పేజీల్లో

www.prajapaksham.in
# ప్రజాపక్షం
ప్రతి అక్షరం ప్రజల కోసం
స్తంభాద్రి భద్రాద్రి
సోమవారం | 17 | నవంబర్ | 2025 పేజీలు : 8

# కృషి, పట్టుదలే విజయానికి సోపానాలు







- ఈ జాబ్ మేళా నిరుద్యోగుల పాలిట వరం
- త్వరలో మల్టీప్లెక్స్, షాపింగ్ మాల్స్ ఏర్పాటు : ఎంఎల్ఏ కూనంనేని
- సుమారు మూడువేల మందికి ఉద్యోగ అవకాశాలు

**ప్రజాపక్షం/భద్రాద్రి కొత్తగూడెం :** కృషి, పట్టుదల, సమయ పాలనను పాటించి చదువులు సాగిత్తే విజయాలు వాటంతటవే వరిస్తాయని, నేటి యువత పెద్ద ఎత్తున చదువులపై శ్రద్ధ పెట్టి భవిష్యత్‌ను బంగారుమయంగా తీర్చుదిద్దుకోవాలని, ఇలాంటి జాబ్ మేళాలను సద్వినియోగం చేసుకోని ఉద్యోగాలు సాధించి ఆర్థిక స్థిరత్వాన్ని పెంపొందించుకోవాలని, ఈ జాబ్‌మేళా నిరుద్యోగుల పాలిట వరమని కొత్తగూడెం శాసన సభ్యులు, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివ రావు అన్నారు. సింగరేణి సంస్థ సౌజన్యంతో ఆదివారం కొత్తగూడెం క్లబ్‌లో ఏర్పాటు చేసిన మెగాజాబ్ మేళాకు అపూర్వ స్పందన లభించింది. 71 కంపెనీలతో నిర్వహించిన ఈ జాబ్ మేళాకు సుమారు 8500 మంది నిరుద్యోగులు హాజరయ్యారు. పలు కంపెనీలు నిర్వహించిన ఇంటర్వ్యూల్లో ప్రతిభ కనబరిచిన వారికి అప్పటికప్పుడే ఉద్యోగ అవకాశాలు

మిగతా 2లో..

## అభ్యుదయ సాహిత్యంతో
# సమాజ మార్పు



- కవులు సామాజిక సమస్యలపై స్పందించాలి
- అభ్యుదయ రచయితల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కెవిఎల్

**ప్రజాపక్షం/ఖమ్మం :** సమాజ మార్పుకు, చైతన్యానికి కవులు, కళాకారులు తోడ్పాడాలని అభ్యుదయ సాహిత్యంతో సమాజంలో మార్పు తథ్యమని అభ్యుదయ రచయితల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కెవిఎల్ తెలిపారు. కవులు సామాజిక సమస్యలపై స్పందిస్తూ రచనలు చేయాలని, మారిన పరిస్థితుల్లో అభ్యుదయ సాహిత్య అవసరం పెరుగుతుందన్నారు. అభ్యుదయ రచయితల సమావేశం ఆదివారం స్థానిక గిరిప్రసాద్ భవన్‌లో లెనిన్ శ్రీనివాస్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన కెవిఎల్ మాట్లాడుతూ స్వాతంత్ర్య పోరాటంలోనూ, సాయుధ తెలంగాణ పోరాట కాలంలోనూ వెలువడిన సాహిత్యం దేశ ప్రజలను జాగృతం చేసింది. పాటలు అనేక ఉద్యమాలకు ప్రేరణగా నిలిచాయి. ముఖ్యంగా ప్రజలను మేల్కొలిపే పాటలు, కథలు, కవితలు, విధి నాటకాలు మరింతగా వెలువడాల్సిన

మిగతా 2లో..

# ఇందిరమ్మ రాజ్యం పేదలకు వరం

-పేదల కల కూడు, గూడు నెరవేర్చేది కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రమే..
-మంత్రి పొంగులేటి


2లో



# అందని పెన్షన్ బకాయిలు..!

-ఆందోళన బాటలో పెన్షనర్లు
-నేడు ఇందిరా పార్కులో మహా ధర్నా

8లో



# కృషి, పట్టుదలే విజయానికి సోపానాలు







**(మొదటిపేజీ తరువాయి)**

కల్పిస్తూ నియామక పత్రాలు జారీ చేయడంతో పాటు వివిధ కంపెనీలు 3వేల మందికిపైగా ఉద్యోగ అవకాశాలు కల్పించాయి. దీంతో నిరుద్యోగుల కుటుంబాల్లో ఆనందోత్సాహాలు వెల్లు విరిసాయి. ముందుగా ఎంఎల్ఏ కూనంనేని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్, సంగరేణి సంస్థ సి అండ్ ఎండి బలరామ్, సింగరేణి డైరెక్టర్ పా గౌతం పోట్రు, ఎస్పి రోహిత్ రాజ్‌తో కలిసి జ్యోతి ప్రజల చేశారు. అనంతరం జరిగిన సభలో ఎంఎల్ఏ మాట్లాడుతూ ఉన్నత చదువులు చదువుకుని ఎందరో నిరుద్యోగులుగా ఉన్నారని, వారికి ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు కొత్తగూడెం కేంద్రంగా జాబ్‌మేళా ఏర్పాటు చేసినట్లు తెలిపారు. యువత అవకాశాలను అందిపుచ్చుకుని ముందుకు సాగాలని, తెలివితేటలు ఏ ఒక్కరి సొత్తుకాదని, పట్టుదలతో చదివి పైకి ఎదగాలన్నారు. ప్రభుత్వ ఉద్యోగాల కోసం ఎదురు చూడకుండా ప్రైవేటు రంగాల్లో ఉన్న అవకాశాలు చేజిక్కించుకుని ఆర్థికంగా స్థిరపడాలన్నారు. ఉద్యోగాలు రానివారు నిరుత్సాహానికి గురుకావద్దని, భగత్‌సింగ్, చేగవేరా, అంబేద్కర్, అబ్రహం లింకన్ వంటివారి జీవితాలను ఆదర్శంగా తీసుకుని ముందుకు సాగాలన్నారు. నేడు ఎంతో అవసరమైన కమ్యూనికేషన్ స్కిల్స్, సాంకేతిక పరిజ్ఞానాన్ని క్రమంగా పెంచుకుంటూ, ఆంగ్ల భాషపై పట్టుపెంచుకోవాలని సూచించారు. కష్టపడి పనిచేసే వారికి మంచి గుర్తింపు వస్తుందని, అనుభవం ఎంతో గొప్పదని తెలిపారు. ఓటమి నుంచి నేర్చుకున్న పాఠలాను నెమరు వేసుకుంటూ ఒక్కొక్క మెట్టు పైకి ఎక్కుతూ ముందుకు సాగిన వారు జీవితంలో ఎలాంటి కష్టాలు వచ్చినప్పటికీ చలించరన్నారు. పుట్టగానే ఎవ్వరూ గొప్పవారు కారని, పేదరికం నేర్పిన పాఠాలను మదిలో పెట్టుకుని ఎదిగేందుకు ప్రయత్నించిన వారే మేధావులని, ప్రస్తుతం మన మధ్యలో ఉన్న ఐఏఎస్, జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్, ఐపిఎస్, ఎస్పి రాహుల్ మధ్యతరగతి కుటుంబాల నుండి వచ్చిన వారే అని, వారు నేడు సమాజంలో ఉన్నతమైన హోదాల్లో ఉన్నారని, అందుకు వారు చేసిన కృషే కారణం అన్నారు. కొత్తగూడెం నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో ముందుకు తీసుకెళ్లేందుకు కృషి జరుగుతుందని, ఎన్నడూ జరగని అభివృద్ధి ఈ రెండేళ్లలో ఈ నియోజకవర్గంలో జరిగిందన్నారు. శిథిలావస్తకు చేరిన బస్టాండ్‌ను పూర్తిగా తొలగించి రూ.16 కోట్లతో నూతన భవనాలు నిర్మించనున్నట్లు తెలిపారు. కొత్తగూడెం రూపురేఖలు మార్చేందుకు మల్టిఫెక్సీతో పాటు షాపింగ్ కాంప్లెక్ నిర్మించనున్నామని, తద్వారా యువతకు ఉద్యోగ అవకాశాలు వస్తాయని చెప్పారు. అందే విధంగా పోస్టాఫీస్ సెంటర్ నుండి డబుల్ రోడ్ నిర్మించేందుకు చర్యలు చేపడుతున్నట్లు చెప్పారు. కొత్తగూడెం పట్టణంలో రద్దీని తగ్గించేందుకు రూ.400 కోట్లతో బైపాస్ రోడు నిర్మించనున్నామని తెలిపారు. ఇప్పటికే ఎర్త్ యూనివర్సిటీ ఏర్పాటు జరిగిందని, త్వరలో ఐటి హాబ్ నిర్మాణానికి చర్యలు తీసుకుంటున్నామన్నారు. పాల్వంచ కేటిపిఎస్‌లో 800 మెగావాట్ల సామర్థ్యం గల రెండు విద్యుత్ కేంద్రాలను త్వరలో నెలకొల్పేందుకు ప్రణాళికలు సిద్ధం చేసి ప్రభుత్వానికి సమర్పించామని, ఇందుకోసం ఢిల్లీకి చెందిన ఓ సంస్థ ద్వారా సర్వే కూడా చేసినట్లు చెప్పారు. విమానాశ్రయం ఏర్పాటుకు తీవ్ర కృషి జరుగుతోందని, ఇందుకు కలెక్టర్ తోడ్పాటు మరువలేనిది అన్నారు. కొత్తగూడెం నియోజకవర్గంలో డయాలిస్ రోగుల సౌకర్యార్థం 20 డయాలిస్ యంత్రాలను అందుబాటులోనికి తెచ్చామని, మౌళిక సదుపాయాల కల్పనతో పాటు ప్రజారోగ్యానికి కూడా పెద్దపీట వేస్తున్నామన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రులు భట్టి, తుమ్మల, పొంగులేటిలు నియోజకవర్గాభివృద్ధికి ఎంతగానే సహకరిస్తున్నారని, వారందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అనంతరం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ మాట్లాడుతూ పేదరికం గొప్ప వరమని, ఆ నేపథ్యం నుండివచ్చి నేను కష్టపడి చదువుకుని జిల్లా కలెక్టర్ స్థాయికి ఎదిగినట్లు చెప్పారు. చదువొక్కటే మనిషి జీవితాన్ని అందంగా మారుస్తుందని, ఆ చదువుని నమ్ముకున్న వారు ఎవ్వరూ చెడిపోలేదన్నారు. ఎస్పి రోహిత్ రాజ్ మాట్లాడుతు యువత జీవితాలు వారి నడవడికమీద ఆధారపడి ఉంటాయని, చదువుకునే రోజుల్లో చదువులపైనే శ్రద్ధ పెట్టాలని, చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలన్నారు. సిఎం అండ్ ఎండి బలరామ్ నాయక్ మాట్లాడుతూ తాము చదువుకునే రోజుల్ల ఇన్ని సౌకర్యాలు లేవని, పట్టుదలలే పెట్టుబడిగా కష్టపడి చదివామని, ఇళ్లకు దూరంగా ఉంటూ కాలేకడుపులతో పుస్తకాలతో కుస్తీపట్టామని అందుకే నేడు మీముందు సగర్వంగా నిలిచామని తెలిపారు. డైరెక్టర్ పా గౌతం పోట్రు మాట్లాడుతూ యువత ఉద్యోగాలు సాధించి ఉన్నతస్థానాల్లో నిలవాలని, సింగరేణి కార్మికులు సంస్థ అభివృద్ధికి పాటుపడాలని తెలిపారు. అనంతరం కారుణ్య నియామకాల్లో భాగంగా 374 మందికి ఉద్యోగ నియామక పత్రాలను అందజేసారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎక్సే సాబీర్ పాషా, సింగరేణి కొత్తగూడెం ఏరియా జిఎం షాలేమ్ రాజు, సింగరేణి కాలరీస్ వర్కర్స్ (ఏఐటియూసి) గుర్తింపు సంఘం అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య, ప్రధాన కార్యదర్శి రాజ్‌కుమార్, అడిషనల్ జనరల్ సెక్రెటరీ మిర్యాల రంగయ్య, సెంట్రల్ సెక్రెటరి వంగా వెంకట్, కార్పోరేట్ సెక్రెటరి రమణమూర్తి, ప్రాతినిధ్య సంఘం ఐఎన్‌టియూసి నాయకులు, ప్రెసిడెంట్ త్యాగరాజన్, వైస్ ప్రెసిడెంట్ రజాక్, పితాంబరం, ఏఐటియూసి నాయకులు వట్టికొండ మల్లిఖార్జున రావు, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కంచర్ల జమలయ్య, వాసిరెడ్డి మురళీ, సలిగంటి శ్రీనివాస్, ఉప్పుశెట్టి రాహుల్, ఫయూమ్, భూక్య ధ్రసు, సింగరేణి అధికారులు, ఉద్యోగులు, వివిధ కంపెనీల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ రాజ్యం పేదలకు వరం





**ప్రజాపక్షం/సత్తుపల్లి:** పేదల కలైన కూడు, గూడు అందించి పేదలకు వరాలిస్తున్న ఇందిరమ్మ రాజ్యం పేదలకు వరమన్నారు రాష్ట్ర రెవిన్యూ,గృహ నిర్మాణ, సమాచార శాఖామాత్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి. ఆదివారం పట్టణంలోని 11, 22, 23 వ వార్డుల్లో నూతనంగా నిర్మించిన ఇందిరమ్మ ఇండ్ల గృహప్రవేశ కార్యక్రమాల్లో రాష్ట్ర కాంగ్రెస్ నాయకుడు డా.మట్టా దయానంద్ విజయ్ కుమార్ తో కలిసి మంత్రి పొంగులేటి శ్రీనన్న గృహ ప్రవేశాలు చేశారు. 11వ వార్డ్ వెంగళరావు నగర్ కాలనీలో ఇందిరమ్మ ఇల్లు లబ్ధిదారులు షేక్ చత్తాభి, 22 వ వార్డ్ నేతాజీ రోడ్ లో పాండే సత్యవతి, ఈశ్వరరావు, 23 వ వార్డ్ శ్రీనివాస్ టాకీస్ రోడ్ లో కొవ్వూరు వెంకటేశ్వరరావు, విజయలక్ష్మి ల ఇందిరమ్మ ఇండ్ల గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం మంత్రి పొంగులేటి మాట్లాడుతూ గత ప్రభుత్వం పేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పేరుతో దగా చేసిందన్నారు. ఇందిరమ్మ రాజ్యంలో ప్రతి ఇంటిలో సంతోషాలు వెల్లువిరుస్తున్నాయన్నారు. ఈ కార్యక్రమం లో సత్తుపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ దోమ ఆనంద్ బాబు, జాతీయ బీసీ సంఘం ఖమ్మం జిల్లా అధ్యక్షులు నారాయణవరపు శ్రీనివాస్, సత్తుపల్లి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గాదె చెన్నారావు, సీనియర్ నాయకులు దొడ్డా శ్రీను, కమల్ పాషా, సుబ్బారెడ్డి, మాజీ కౌన్సిలర్స్ దూదిపాళ్ళ రాంబాబు, నాగుల్ మీరా, కంటె నాగలక్ష్మి, మాజీ కౌన్సిలర్స్, మహిళా, యూత్, ఎన్ఎస్ యూఐ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# నిబంధనల ప్రకారం భూ సమస్యలు పరిష్కరించాలి

**-అదనపు కలెక్టర్ శ్రీనివాసరెడ్డి**



**ప్రజాపక్షం/ ఖమ్మం :** ప్రభుత్వ నిబంధనల ప్రకారం భూ సమస్యలు పరిష్కారించాలని అదనపు కలెక్టర్ పి. శ్రీనివాసరెడ్డి అధికారులకు సూచించారు. ఆదివారం సింగరేణి, కామేపల్లి తహసీల్దార్ కార్యాలయాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూ పెండింగ్ సమస్యలను తక్షణం పరిష్కరించాలని, తిరస్కరించే దరఖాస్తులకు ఖచ్చితంగా కారణాలను తెలపాలన్నారు. భూ భారతి పోర్టల్‌లో వంద శాతం అప్‌డేట్ చేయాలని ఆయన సూచించారు. సాదాబైనామా దరఖాస్తులను ఎటువంటి తప్పిదాలు లేకుండా క్షుణ్ణంగా పరిశీలించాలన్నారు. అక్రమాలకు పాల్పడినట్లు తేలిస్తే కఠిన చర్యలు ఉంటాయని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్లు సుధాకర్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# అభ్యుదయ సాహిత్యంతో సమాజ మార్పు

**(మొదటిపేజీ తరువాయి)**

అవసరం ఉందన్నారు. తెలంగాణ సాయుధ పోరాట కాలంలో బండి యాదగిరి అలపించిన బండెనక బండి కట్టి పదహారు బండ్లు కట్టి ఏ బండ్లో వస్తావు కొడకో నైజాం సర్కారోడా అన్న పాట యావత్ తెలంగాణ ప్రజలను కార్యోన్ముఖులను చేసిందని కెవిఎల్ తెలిపారు. అధునిక యుగంలో డిజిటల్ వ్యవస్థపై నేటి తరం ఆధారపడిన పాటకు ప్రజా సాహిత్యానికి పదును తగ్గలేదు. ప్రజా సాహిత్యం విరివిగా వెలువడితే అందుకు అనుగుణంగా కళారూపాలు పుట్టుకొస్తాయని వాటిని ప్రజల్లోకి తీసుకెళ్లాలని కెవిఎల్ కోరారు. సిపిఐ శతాబ్ది ఉత్సవ ముగింపు సంబురాలు డిసెంబర్ 26న ఖమ్మంలో జరగనున్న సందర్భంగా అభ్యుదయ రచయితల సంఘం సామాజిక, రాజకీయ, ఆర్థిక అంశాలు నేటి పరిస్థితులపై అభ్యుదయ రచయితల నుండి రచనలను ఆహ్వానిస్తుందని ఆయన తెలిపారు. చైతన్యగుమ్మంగా వామపక్ష ఉద్యమ పురిటి గడ్డగా పేరొందిన ఉమ్మడి ఖమ్మం జిల్లాలో కవులు, సాహిత్యవేత్తలు సమకాలీన పరిస్థితులపై స్పందించి రచనలు చేయాలని ఆ రచనలను పుస్తక రూపంలో తీసుకొస్తామన్నారు. అభ్యుదయ రచయితల సంఘం ఆధ్వర్యంలో సెమినార్‌లు, సదస్సులు నిర్వహిస్తున్నట్లు కెవిఎల్ తెలిపారు. ఈ సమావేశంలో అభ్యుదయ రచయితల సంఘం రాష్ట్ర అధ్యక్షులు పల్లెర్ల వీరస్వామి, సిపిఐ జిల్లా కార్యదర్శి దండి సురేష్, సహాయ కార్యదర్శి జమ్ముల జితేందర్‌రెడ్డి, కవులు రౌతు రవి, కన్నెకంటి వెంకటయ్య, నిధి, కాంతేశ్వరరావు, గోపిశెట్టి వెంకటేశ్వరరావు, ఆంజనేయులు, భారతి, శైలజ తదితరులు పాల్గొనగా శింగు నర్సింహారావు ఆహుతులను వేదికపైకి ఆహ్వానించి లక్ష్యాన్ని వివరించారు.




పెన్షనర్ల సమస్యలను పరిష్కరించాలని టాప్రా ఆధ్వర్యంలో జరుగుతున్న రిలే నిరాహార దీక్షల శిబిరాన్ని ఆదివారం ప్రారంభించిన సిపిఐ జాతీయ సమితి సభ్యులు బాగం హేమంతరావు, సిపిఐ నగర కార్యదర్శి ఎస్‌కె జానిమియా తదితరులు దీక్షలో పాల్గొన్న టాప్రా నాయకులు

# నకిలీ విత్తనాలతో నష్టపోయాం..



**-మాకు న్యాయం చేయండి**
**-వ్యవసాయాధికారులను ఆశ్రయించిన రైతులు**

**ప్రజాపక్షం/నేలకొండపల్లి :** తమకు నకిలీ విత్తనాలు అంటగట్టారని, తమకు న్యాయం చేయాలని బాధిత రైతులు వ్యవసాయాధికారులను ఆశ్రయించారు. వివరాలు ఇలా ఉన్నాయి. నేలకొండపల్లి మండలం లోని బోదులబండ గ్రామానికి చెందిన కుక్క వీరమ్మ, కుక్క గురవయ్య, కుక్క చంద్రయ్య లు మొత్తం 15 ఎకరాలలో వరి సాగు చేశారు. వరి విత్తనాలను సూర్యాపేట జిల్లా, కోదాడ లోని ఓ దుకాణం వద్ద 21 విత్తన ప్యాకెట్ల ను కొనుగోలు చేశారు. దుబ్బు కట్టలేదు. వరి గింజ పూర్తిగా పాలు పోసుకోలేదు. ఎకరానికి కనీసం 10 బస్తాలు కూడ దిగుబడి వచ్చే పరిస్థితి లేదు. ఈ విషయం పై సంబంధిత డీలర్ ద్వారా కంపెనీ కి ఫిర్యాదు చేసినా పట్టించుకోవటం లేదని ఆరోపించారు. ఈ విషయం పై బాధిత రైతులు వ్యవసాయాధికారులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు స్థానిక ఏఈవోఅవినాష్ ఆదివారం క్షేత్ర స్థాయిలో వరి పంట ను పరిశీలించారు. నివేదిక ను అధికారులకు అందించనున్నట్లు పేర్కోన్నారు. ఈ సందర్భంగా బాధిత రైతులు మాట్లాడారు. తమకు కల్తీ విత్తనాలు అందించి మోసం చేశారని, తమకు న్యాయం చేయాలని వేడుకున్నారు. మోసం పై జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేయనున్నట్లు తెలిపారు.


# ఘనంగా ఆర్యవైశ్య వన సమారాధన





**ప్రజాపక్షం/మధిర :** కార్తీక మాసం సందర్భంగా ఆర్యవైశ్య వన సమారాధన కమిటీ ఆధ్వర్యంలో ఆత్కూరు గ్రామంలోని అబ్బూరి వారి మామిడితోటలో ఆదివారం అంగరంగ వైభవంగా ఆర్యవైశ్య వన సమారాధన కార్యక్రమాన్ని నిర్వహించారు. ముందుగా ఆవధానులు భాస్కర్ శర్మ ఆధ్వర్యంలో ఆర్యవైశ్య దంపతులు సత్యనారాయణస్వామి వ్రతం నిర్వహించారు. ఖమ్మం జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు పసుమర్తి చంద్రరావు ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ ఆర్యవైశ్యులు నిర్వహించే వన సమారాధన కార్యక్రమాన్ని ప్రతిఒక్క సామాజిక వర్గంలో నిర్వహిస్తున్నారని, ఇది ఆర్యవైశ్యుల గొప్పతనమని కొనియాడారు. ముఖ్యంగా ఆర్యవైశ్యులు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలని, ఆ దిశగా ప్రభుత్వం ఆర్యవైశ్యుల అభ్యున్నతికి తోడ్పాటు నందించాలని కోరారు. ఆర్యవైశ్యులంతా ఐక్యతతో ఉండి సమాజంలో ఉన్నతంగా ఎదగాలని ఆకాంక్షించారు. అనంతరం నిర్వహించిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. కార్యక్రమంలో పల్లపోతు ప్రసాదరావు, మిరియాల వెంకటరమణగుప్తా, కోన జనార్ధన్‌రావు, రంగా అప్పారా వు, రంగా హన్మంతరావు, దేవిశెట్టి రంగారావు, రంగా శ్రీనివాసరావు, కుంచం కృష్ణారావు, కాకరపర్తి శ్రీనివాసరావు, దోకుపర్తి సత్యంబాబు, వంగవీటి రాజశేఖర్, దాచేపల్లి రాము, చలువాది శ్రీనివాసరావు, వనమా కిరణ్, పుల్లఖండం చంద్రశేఖర్, గొండెల ముత్తయ్య, కాజా చక్రధర్, కేతేపల్లి సతీష్, ఇరుకుళ్ళ సురేష్, చల్లా సత్యనారాయణ పాల్గొన్నారు.

# బోడేపూడి వైద్యశిబిరం విజయవంతం





**ప్రజాపక్షం/వైరా:** వైరా సిపిఎం కార్యాలయం బోడేపూడి వెంకటేశ్వరరావు భవనంలో ప్రతి నెల మూడో ఆదివారం బోడేపూడి కళానిలయం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న బోడేపూడి వైద్యశిబిరాన్ని 125వ నెల విజయవంతంగా నిర్వహించారు. ఆదివారం బోడేపూడి వైద్యశిబిరం ద్వారా షుగర్, బిపి, కొలెస్ట్రాల్, గ్యాస్, అల్సర్ తదితర వ్యాధులతో బాధపడుతున్న 576 మ ంది పేద, మధ్యతరగతి ప్రజలు ఉచితంగా వైద్యసేవలు పొందారు. నెల రోజులకు సరిపడా మందులను కేవలం రూ,.100లకే అందించారు. బోడేపూడి వైద్యశిబిరంపై పూర్తి నమ్మకంతో వేలాది మంది ప్రజలు త పది సంవత్సరాల క్రితం నుంచి ఉచితంగా వైద్యసేవలు పొందుతున్నారు. ఈ సందర్భంగా బోడేపూడి కళానిలయం కార్యదర్శి బొంతు రాంబాబు మాట్లాడుతూ ఆహార అలవాట్లు నిత్య జీవితంలో ఎదుర్కొంటున్న ఒత్తిడి వలన అనేక ఆరోగ్య సమస్యలు వస్తున్నాయని అన్నారు. శరీర బరువును నియంత్రించుకోవాలని చక్కెర, స్వీట్లు, కూల్‌డ్రింక్స్ మొదలైన వాటిని పూర్తిగా మానేయాలని, కూరగాయలు, ఆకుకూరలు, గింజులు ఎక్కువగా తినాలని, ఒత్తిడి తగ్గించుకోవాలని, ప్రతిరోజు క్రమం తప్పకుండా వ్యాయామం చేయాలని సూచించారు. శీతాకాలంలో చలి తీవ్రత పెరుగుతున్న దృష్ట్యా షుగర్ పేషెంట్స్ గుండె సంబంధించిన పరీక్షలు చేయించుకోవాలని సలహా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బోడేపూడి వైద్యశిబిరం బాధ్యులు సుంకర సుధాకర్, వాలంటీర్లు చింతనిప్పు చలపతిరావు, బొంతు సమత, గుడిమెట్ల మోహన్‌రావు, అనుమోలు రామారావు, మాదినేని రజిని, మోదుగు నాగరాణి, మల్లెంపాటి ప్రసాదరావు, హరి వెంకటేశ్వరరావు, కంభంపాటి సత్యనారాయణ, మందడపు నాగేశ్వరరావు, పూనాటి సూరయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన

**ప్రజాపక్షం/ ఎర్రుపాలెం :** ఎర్రుపాలెం మండలం మామునూరు గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన ఉచిత వైద్యశిబిరానికి విశేష స్పందన లభించింది. అమరజీవి వివిఎల్.నర్సింహారావు కుమారుడు యపాచేద మధు, మామునూరు శ్రీనివాసరావు, వరకూటి ఆదాం ఆర్థిక సహాయంతో ఏర్పాటు చేసిన వైద్యశిబిరంలో అధికసంఖ్యలో ప్రజలు పాల్గొని వైద్య సేవలు పొందారు. ఈ సందర్భంగా మధిర డివిజన్ కార్యదర్శి మడుపల్లి గోపాలరావు మాట్లాడుతూ సిపిఎం పార్టీలో పనిచేసి అమరులైన వారి జ్ఞాపకార్థం ఉచిత వైద్యశిబిరాన్ని ఏర్పాటు చేయటం అభినందనీయమన్నారు. ఎందరో అమరులు కార్మిక, కర్షక పేదల సమస్యల పరిష్కారం కోసం పనిచేశారని, వారి జీవితం మనకు ఆదర్శమన్నారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ వైద్యులు చీకటి భార్గవి, డాక్టర్ పిల్లలమర్రి సుబ్బారావు, సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు శీలం నర్సింహారావు,



మండల కార్యదర్శి మద్దాల ప్రభాకర్‌రావు, మధిర పట్టణ కార్యదర్శి పడకంటి మురళీ, యుటిఎఫ్ జిల్లా నాయకుడులు అనుమోలు కోటేశ్వరరావు, సిపిఎం గ్రామశాఖ కార్యదర్శి కన్నెబోయిన శ్రీనివాసరావు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## బంగారు గొలుసు చోరీ

**ప్రజాపక్షం/ఖమ్మం క్రైం :** నగరంలోని బైపాస్ రోడ్డు చైతన్య నగర్ వద్ద నడిచి వెళ్తున్న మహిళ మెడలోని బంగారు గొలుసు ఓవ్యక్తి చోరీకి పాల్పడ్డాడు. భాదితురాలి కథనం ప్రకారం నేలకొండపల్లి మండలం అనాసాగర్‌కు చెందిన నున్న సంధ్య ఖమ్మంలోని బంధువుల ఇంట్లో శుభకార్యనికి హాజరైయేందుకు వెళ్తుండగా బైపాస్‌రోడ్డు చైతన్య నగర్ వద్ద వెనుక నుంచి వచ్చిన ఓ వ్యక్తి అమె మెడలోని బంగారు గోలుసును తస్కరించాడు. ఆమె కేకలు వేయడంతో గమినించిన స్థానికులు సదరు వ్యక్తిని పట్టుకునేందుకు ప్రయత్నించగా అతడు సాగర్ కాలువ కట్టపై నుంచి పరారు కావడంతో బాధితురాలు టూటౌన్ పోలీసులను ఆశ్రయించింది. ఆమె ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు టూటౌన్ పోలీసులు తెలిపారు. దొంగలించిన బంగారు గొలుసు విలువ సుమారు నలభైవేల రూపాయల వరకు ఉంటుందని బాధితురాలు ఫిర్యాదులో పేర్కొన్నట్లు పోలీసులు తెలిపారు.

## ఎంబిబిఎస్ విద్యార్థికి ఆర్థిక చేయూత



**ప్రజాపక్షం/వైరా:** వైరా మున్సిపాలిటీ పరిధిలోని 14వ వార్డు శాంతినగర్‌కు చెందిన ఆదూరి ప్రేమ్‌కుమార్ తనయుడు ఆదూరి జస్విన్ కుమార్‌కు వికారాబాద్‌లోని మహవీర్ కాలేజీలో ఫ్రీ ఎంబిబిఎస్ సీటు రావడం జరిగింది. ఈ నేపధ్యంలో విద్యార్థి చదువు ఖర్చులు నిమిత్తం ప్రవాస భారతీయుడు ఎన్ఆర్ఐ కొండబోలు సురేష్ రూ.15వేలు ఆర్థిక చేయూతను వైరా ఎస్సై పుప్పాల రామారావు చేతుల మీదుగా ఆదివారం అందించారు. ఈ సందర్భంగా ఎస్సై రామారావు మాట్లాడుతూ విద్యార్థుల చదువుకు ఎన్ఆర్ఐ కొండబోలు సురేష్ అందిస్తున్న చేయూత ఎంతో గొప్పదని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సూర్యప్రకాశరావు, ఆదూరి ప్రేమ్‌కుమార్, కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

## దోపిడి శక్తులకు వ్యతిరేకంగా ఐక్య ఉద్యమాలు



**ప్రజాపక్షం/సత్తుపల్లి:** సిఐటియు సత్తుపల్లి మండల మహాసభ సత్తుపల్లి పట్టణం యూటిఎఫ్ కార్యాలయంలో ఆదివారం నిర్వహించారు. మహాసభలో సిఐటియూ రాష్ట్ర కమిటీ సభ్యులు విఠల్ రావు మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న విధానాల వల్ల కోట్లాది మంది శ్రామికులు తమ ఉపాధిని కోల్పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు కొలికి పోగు సర్వేశ్వరరావు, మహిళా సంఘం సత్తుపల్లి మండల కార్యదర్శి జాజిరి జ్యోతి, ప్రజానాట్యమండలి డివిజన్ అధ్యక్ష కార్యదర్శులు కందే సత్యం, అయినంపూడి సనందరావు, ఎలగం కృష్ణ, కావూరి వెంకటేశ్వరరావు, హసావత్ కృష్ణ, గార్లపాటి విజయ, బెజవాడ వినోద్, గుంటూరు జయరాజు, పరస వెంకటేశ్వరరావు, లక్ష్మి, ఇస్తరయ్య తదితరులు పాల్గొన్నారు.

## సిపిఐ శతాబ్ది ఉత్సవాల ముగింపు సభను విజయవంతం చేయండి




**ప్రజాపక్షం/ బోనకల్ :** డిసెంబర్ 26న ఖమ్మంలో జరిగే సిపిఐ శతాబ్ది ఉత్సవాల ముగింపు సభను జయప్రదం చేయాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు తోట రామాంజనేయులు పిలుపునిచ్చారు. ఆదివారం మండలంలోని కలకోట గ్రామంలో వాల్ రైటింగ్ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి యంగల ఆనందరావుతో కలిసి ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా తోట రామాంజనేయులు మాట్లాడుతూ భారత గడ్డపైన 1925 డిసెంబర్ 26వ తేదీన ఉత్తర ప్రదేశ్‌లోని కాన్పూర్ ప్రాంతంలో భారత కమ్యూనిస్టు పార్టీ ఏర్పాటు చేయడం జరిగిందని, పేదల కోసం, బడుగు, బలహీనవర్గాల కోసం కార్మిక కర్షక శ్రేయస్సు కోసం సమసమాజ స్థాపన కోసం ఏర్పడిన పార్టీయే భారత కమ్యూనిస్టు పార్టీ అని అన్నారు. ఎన్నో త్యాగాలు ఎన్నో పోరాటాలు ఎన్నో భూ పోరాటాలు ఎంతో మంది ప్రాణ త్యాగాల చరిత్ర ఉన్న పార్టీ సిపిఐదని అన్నారు. డిసెంబర్ 26వ తేదీన ఖమ్మం పట్టణంలో లక్షలాది మందితో భారీ బహిరంగ సభ ఉంటుందని, పార్టీశ్రేణులు కార్మికులు, కర్షకులు, రైతులు శ్రేయోభిలాషులు పార్టీ అభిమానులు అత్యధిక సంఖ్యలో పాల్గొని బహిరంగ సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యవర్గ సభ్యురాలు యంగల వెంకటమ్మ, ఆర్టీసి ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు అబ్బాస్, యంగల ప్రభుదాస్ తదితరులు పాల్గొన్నారు.

## రాజీ మార్గమే రాజమార్గం

**ప్రజాపక్షం/ఖమ్మం క్రైం :** రాజీమార్గమే రాజమార్గమని.. లోక్ అదాలత్‌లో ఇరువర్గాలకు న్యాయం జరుగుతుందని పోలీసు కమిషనర్ సునీల్‌దత్ అన్నారు. అందుకు నిదర్శనం గత కొద్ది రోజులుగా జిల్లా న్యాయస్థానంలో నిర్వహించిన ప్రత్యేకలోక్‌అదాలత్ అని చెప్పవచ్చాన్నారు. శనివారం రాత్రి ముగిసిన లోక్‌అదాలత్‌లో జిల్లావ్యాప్తంగా 5838 కేసులు పరిష్కారామం అయ్యాయని ఆదివారం ఆయన ఒక ప్రకటనలో తెలిపారు. దీనిపై కక్షిదారులో అవగాహన కల్పించడంతో ఎక్కువ సంఖ్యలో వారు న్యాయస్థానానికి హాజరై కేసులలో రాజీ కుదుర్చుకున్నారని పేర్కొన్నారు. సైబర్‌క్రైం కేసుల్లో 92 లక్షల రూపాయలకు పైగా రిఫండ్ మొత్తాన్ని బాధితులకు అందజేసినట్లు సిపి వివరించారు. పరిష్కారం అయిన వాటిలో ఎఫ్ఐఆర్ కేసులు 605, ఈ పెట్టి కేసులు 2583, డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు 2650, సైబర్ కేసులు 195 ఉన్నాయని తెలిపారు. మొత్తం 5838 కేసుల ద్వారా రూ.92,45,636/ బాధితులకు అందజేసినట్లు పేర్కొన్నారు. కక్షిదారులోల అవగాహన కల్పించి కేసుల పరిష్కారానికి కృషిచేసిన పోలీసు అధికారులను, సిబ్బందిని పోలీసు కమిషనర్ సునీల్‌దత్ అభినందించారు. అదేవిధంగా లోక్ అదాలత్ సద్వినియోగానికి సహకరించిన న్యాయవాదులు, కక్షి దారులు, న్యాయసేవాధికారులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

# విజయవంతమైన మెగా జాబ్‌మేళా

**-8,500 మంది హాజరు, 2915 మందికి నియామక పత్రాలు**
**-జిల్లా నలుమూలల నుండి తరలి వచ్చిన నిరుద్యోగులు**



**ప్రజాపక్షం/ భద్రాద్రి కొత్తగూడెం :** సింగరేణి సంస్థ సౌజన్యంతో, ఎంఎల్‌ఏ కూనంనేని సాంబశివరావు నేతృత్వంలో కొత్తగూడెం క్లబ్‌లో ఆదివారం జరిగిన జాబ్ మేళా కనీవినీ ఎరుగుని రీతిలో విజయవంతమైంది. సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్‌కె సాబీర్ పాషా నేతృత్వంలో పక్కా ప్రణాళిక ప్రకారం పది రోజుల ముందు నుండే వివిధ ప్రచార, ప్రసార మాధ్యమాలతో పాటు మైకల ద్వారా పెద్ద ఎత్తున ప్రచారం చేయడంతో ఈ జాబ్‌మేళాకు విశేషస్పందన లభించింది. ఆన్‌లైన్,ఆఫ్‌లైన్ విధానంలో 8500 మంది తమపేర్లను నమోదు చేసుకోగా, 2915 మంది నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తూ నియామకపు పత్రాలు జారీ చేశారు. ఉదయం 9 గం.నుండే అభ్యర్థులు రాక మొదలు కావడంతో 81 కౌంటర్లు ఏర్పాటు చేసి గ్రేడింగ్ విధానంలో ఇంటర్వ్యూలు నిర్వహించారు. డిగ్రీ ఆపై చదువుల గల వారికి సింగరేణి కొత్తగూడెం క్లబ్ మెయిన్ హాల్లో, ఇంటర్, డిప్లొమా,ఐటిఐ,10వ తరగతి వారికి మినీ హాల్లో ఇంటర్వ్యూలు జరిగాయి. సుమారు 71 కంపెనీలు ఈ జాబ్‌మేళాకు హాజరయ్యాయి. దిగ్గజ కంపెనీలతో పాటు పలు రకాల సంస్థల్లో నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు దక్కాయి.

# విద్యార్థులు సృజనాత్మక శక్తిని పెంచుకోవాలి



**ప్రజాపక్షం/భద్రాద్రి కొత్తగూడెం :** విద్యార్థులు వారిలో దాగున్న సృజనాత్మక శక్తిని మరింతగా పెంచుకోవాలని గ్రంథాలయ చైర్మన్ పసుపులేటి వీరబాబు అన్నారు. గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా ఆదివారమైన మూడో రోజు విద్యార్థినీ విద్యార్థులకు చిత్రలేఖన పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యాతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ సెల్ ఫోన్లతో బిజీబిజీగా ఉండే ఈ రోజుల్లో పిల్లలు గ్రంథాలయాలపై మక్కువ చూపడం గర్వంగా ఉందన్నారు. నేటి బాల్యం సెల్‌ఫోన్‌కు బానిసై పోతోందని, తద్వారా అనేక సమస్యలు తలెత్తుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. పిల్లలు గ్రంథాలయాల్లో ఉన్న పుస్తకాలు చదువుతూ పరిజ్ఞానాన్ని పెంచుకోవాలని, తద్వారా బాల్యం భావితరానికి మార్గదర్శకంగా మారుతుందని చెప్పారు. విద్యార్థులను ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు గ్రంథాలయ వారోత్సవాలకు పంపించాలని కోరారు. సుమారు 200 మంది విద్యార్థులు చిత్రలేఖనం పోటీల్లో పాల్గొని పలు రకాల చిత్రాలను గీశారు. అనంతరం గ్రంథపాలకురాలు గుమ్మడి మణిమృదుల మాట్లాడుతూ విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు అందిస్తున్న ప్రోత్సాహం మరువలేనిదని, గ్రంథాల ద్వారా చక్కటి జ్ఞానాన్ని సంపాదించుకోవచ్చని, అంతా ఆ దిశగా పిల్లలను ప్రోత్సహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రంథపాలకులు మధుబాబు, రుక్మిణితో పాటు ఉపాధ్యాయులు సబిత, రమాదేవితో పాటు విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం



**ప్రజాపక్షం/పాల్వంచ :** ప్రమాదవశాత్తు తీవ్రంగా గాయపడిన కుటుంబానికి వర్తక సంఘం కన్వీనర్ చలవాది ప్రకాష్, మిత్రులు ఆదివారం ఆర్థిక సహాయం అందజేశారు. పాల్వంచ శ్రీనివాస కాలనీ సమీపంలోని బంజారా కాలనీకి చెందిన రఘునందన్ రోజువారీ కూలీ పనులు చేస్తూ జీవనం సాగిస్తున్నారు. ఈ క్రమంలో పనుల నిమిత్తం ఆయన భార్య నాగమణితో కలిసి పనుల కోసం వెళుతున్నారు. అజాగ్రత్త, అతివేగం వస్తున్న ఆటో వారిని బలంగా ఢీ కొట్టింది. దీంతో ఆ దంపతులకు బలమైన గాయాలు అయ్యాయి. భద్రాచలంకు చెందిన జయ ఆస్పత్రిలో వారికి ఉచిత వైద్యం జరుగుతుండగా ఖర్చుల నిమిత్తం రూ.15వేల నగదును అందజేశారు. ఈ కార్యక్రమంలో కొల్లు రాము, దారా నగేష్ తదితరులు పాల్గొన్నారు.

# సైబర్ మోసాలతో జరభద్రం..!

**- ఆకర్షణీయమైన ప్రకటనలను నమ్మవద్దు**
**- మోసపూరిత లింకులు, మెసెజ్‌ల పట్ల జాగ్రత్త**
**- ప్రజలకు పోలీసు కమిషనర్ సూచనలు**





**ప్రజాపక్షం/ఖమ్మం క్రైం :** ఆకర్షణీయమైన ప్రకటనలు...అపరిచితుల నుంచి వచ్చే లింక్‌లు, మెసెజ్‌ల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పోలీస్ కమిషనర్ సునీల్‌దత్ తెలిపారు. ఇందుకు సంబంధించి పాటించవలసిన పలు జాగ్రత్తలు, సూచనలను ఆయన మిడియాకు వివరించారు. సైబర్ మోసగాళ్లు నకిలీ ఆన్‌లైన్ ట్రేడింగ్ యాప్‌లు, వైబ్‌సైట్లను రూపొందించి తక్కువ పెట్టుబడితో అధిక లాభాలు వస్తాయని లింక్‌లు, మెసెజ్‌లు పంపుతూ ఆర్థిక మోసాలకు పాల్పడుతున్నారని వాటి పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. గుర్తుతెలియని, అపరిచుతుల నుంచి వచ్చే లింక్‌లు, మెసెజ్‌లను ఓపెన్ చేయవద్దన్నారు. కొత్త, ప్రముఖ కంపెనీలు, సంస్థల పేరున షేర్ల రూపంలో స్టాక్ మార్కెట్‌లో ప్రజల నుంచి తక్కువ ధరకు పెట్టుబడిపెట్టి తక్కువ సమయంలో ఎక్కువ లాభాలు వస్తాయంటూ ఆహ్వానిస్తూ ఐపిఓలను సైబర్ నేరగాళ్లు రూపొందించి వాట్సప్, టెలిగ్రామ్, ఫెస్‌బుక్, ఈమెయిల్ లో పంపిస్తుంటారని వాటిని నమ్మవద్దని సూచించారు. వీటిని నమ్మి పెట్టుబడులు పెట్టి మోసపోయామంటూ తమకు పలు ఫిర్యాదులు వస్తున్నాయని పోలీసు కమిషనర్ పేర్కొన్నారు. సైబర్ నేరగాళ్లు వినియోగించే విధానాలను ఆయన కింది విధంగా తెలియజేశారు..

**మోసం జరిగే విధానం...**

పెద్ద కంపెనీ పేరుతో ఐపిఓ వచ్చిందని నమ్మించే ప్రకటనలు, నకిలీ వెబ్‌సైట్‌లు సృష్టిస్తారు. సదరు లింక్, ఫారమ్‌కు బ్యాంక్ అకౌంట్, పాన్, ఆధార్ కార్డు వివరాలు తెలియజేసి యూపిఐ ద్వారా నగదు చెల్లింపు చేయాలని కోరుతారు. అనంతరం సదరు వైబ్‌సైట్ మూసి మాయమవుతారు. కొన్నిసార్లు నకిలీ షేర్ సర్టిఫికెట్లు, రసీదులు పంపి మోసం చేస్తారు.

**తీసుకోవలసిన జాగ్రత్తలు..**

* ఎవరైనా ఐపిఓలో పెట్టుబడి పెట్టెముందు ఎస్ఈబిఐ, ఎన్ఎస్ఈ, బిఎస్ఈ అధికారిక వెబ్‌సైట్ లో సదరు కంపెనీ నిజంగా ఐపిఓ నమోదు అయిందో లేదో ధృవీకరించుకోవాలి.
* సోషల్ మీడియా, వ్యక్తిగత మెసెజ్‌లు నమ్మవద్దు.
*ఎవరైనా ముందుగా అడ్వాన్స్ పేమెంట్, రిజిస్ట్రేషన్ ఫీజు అడిగితే నగదు చెల్లించవద్దు.

**నకిలీ ట్రేడింగ్ ప్లాట్ ఫామ్ వేదికగా మోసాలు..**

*తక్కువ పెట్టుబడితో లాభాలు వస్తాయని సోషల్ మీడియా, యూట్యేబ్ వీడియోలు, వాట్సాప్ గ్రూప్‌లు, టెలిగ్రామ్ లలో రోజుకు వేల రూపాయల్లో లాభం వస్తుందని వందశాతం నగదు రిటర్న్ పేరుతో వచ్చే ప్రకటనలు చేస్తారు.
*ఇందుకు మొదట సదరు యాప్, వెబ్‌సైట్‌లో రిజిస్టర్ చేయమని చెబుతారు.
* చిన్న మొత్తంలో పెట్టుబడిపెట్టగానే కొంత లాభం చూపించి నమ్మకం కలిగిస్తారు. ఆ తరువాత పెద్ద మొత్తంలో పెట్టుబడులు పెట్టమని ప్రోత్సహిస్తారు.
*విత్‌డ్రా చేయాలంటే టాక్స్, సర్వీస్ చార్జ్ పేరుతో డబ్బులు అడుగుతారు.
*చివరికి సదరు వెబ్‌సైట్, యాప్ యాక్సెస్ నిలిపివేసి డబ్బుతో మాయమవుతారు.
* ట్రేడింగ్ యాప్, వైబ్‌సైట్ ఎస్ఈబిఈ, ఆర్‌బిఐ వద్ద సదరు కంపెనీ రిజిస్టర్ అయిందా లేదా అని తప్పనిసరిగా సరిచూసుకోవాలి.
*గ్యారంటీ రిటర్న్స్, రెట్టింపు నగదు అని చెప్పే వారిని ప్రకటనలు నమ్మవద్దు.
*సోషల్ మీడియాలో వచ్చే నకిలీ యాప్, వైబ్‌సైట్‌లను ఉపయోగించకండి.
*డిజిటల్ అరెస్ట్‌లు నమ్మవద్దు. ఎవరైనా వీడియో, వాట్సప్ కాల్ చేసి పెట్టుబడులు పెట్టమని ఒత్తిడి చేస్తే సదరు కాల్‌ను కట్ చేసి వెంటనే స్థానిక పోలీసులకు ఫిర్యాదు చేయండి.

# వైరా ఏసిపి నియామకమెన్నడో..!

**-సారంగ పాణి వైపే మొగ్గు?**
**75 రోజులు గడుస్తున్న ఏసిపిని నియమించని వైనం**



**ప్రజాపక్షం/వైరా:** వైరా ఏసిపిగా ఇప్పటివరకు ఎవరిని నియమించలేదు. సుమారు 75 రోజులు కావస్తున్న వైరా ఏసిపి ఎవరనేది కూడా తేల్చలేకపోతున్నారు. వైరా ఏసిపిగా విధులు నిర్వహించి రెహమాన్ రిటైర్మెంట్ అయి 75 రోజులు కావస్తూ ఉంది. కాని నేటి వరకు వైరా ఏసిపిని నియమించలేదు. ఇప్పటికే వైరా సబ్ డివిజన్ పరిధిలో చింతకాని మండలంలో పాతర్లపాడులో ఇటీవల హత్య జరగడం, తల్లాడ మండలంలో మరో హత్య కలకలం లేపడంతో పాటు వైరా మున్సిపాలిటీలో పోక్సో కేసు నమోదు కావడంతో పాటు కీలకమైన కేసులు పరిష్కారంలో పర్మినెంట్ ఏసిపి లేకపోవడంతో కూడ ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు సమాచారం. అయితే రెహమాన్ పదవీవిరమణకు ముందు వైరా ఏసిపిగా సారంపాణి నియమిస్తూ ప్రభుత్వం అధికారికంగా ఉత్తర్వులు కూడా జారీ చేసింది. తర్వాత మరల ఉత్తర్వులు నిలిపివేశారు. అయితే ఈ మధ్యకాలంలో వైరా ఏసిపిగా పలువురు పేర్లు వినిపించడంతో పాటు, ట్రైనీ ఐపిఎస్ అధికారి కూడా వస్తారనే వాదన కూడా వినిపించాయి. కాని 75 రోజులు గడుస్తున్న ఎవరిని నేర్పించలేదు.

**సారంగపాణి వైపే మొగ్గు?**



వైరా ఏసిపిగా గతంలో ఉత్వర్వులు విడుదల చేశారు. అయితే ప్రస్తుతం వైరా ఏసిపిగా సారంగపాణిని మరల నియమించేందుకు మొగ్గుచూపుతున్నట్లు తెలుస్తుంది. ఇప్పటికే చాలా రోజులు కలవడంతో వైరాకు ఏసిపి నియామకం చాలా అవసరమని భావించిన సారంగపాణిని వైరా ఏసిపిగా నియమించనున్నట్లు ప్రకారం జరుగుతుంది. ఏది ఏమైనప్పటికీ వైరా ఏసిపిగా ఎవరిని నియమిస్తారో లేదా అనేదా వేచిచూడాలి.

# ఎంఎల్‌ఏ రాందాస్ నాయక్ కృషితో కారేపల్లిలో సీసీ రోడ్లు

**ప్రజాపక్షం/కారేపల్లి:** కారేపల్లి గ్రామంలో సుమారు 2కోట్లతో సీసీ రోడ్లు వైరా ఎంఎల్‌ఏ రాందాస్‌నాయక్ మంజూరు చేయించారు. ఈసందర్భంగా కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు ఇమ్మడి తిరుపతిరావు సిసి రోడ్ల నిర్మాణ కాంట్రాక్టర్స్‌కి నాణ్యమైన రోడ్లు పోయాలని సూచించారు. అక్కడక్కడ వర్షపు నీరు వెళ్ళుటకు సిమెంట్ పైపులు వేయలని, కాంట్రాక్టర్స్‌కి తెలిపారు. రాబోయే కొద్ది రోజులలో మిగిలిన గల్లీలలో కూడా సీసీ రోడ్లు పోయిస్తామని తెలిపారు. ఈకార్యక్రమంలో ఇమ్మడి తిరుపతిరావుతో పాటు కాంగ్రెస్ నాయకులు తోగర శ్రీను పాల్గొన్నారు.




# అసౌకర్యాల నిలయంగా వియం బంజర బస్టాండ్..!

**-అపరిశుభ్రంగా బస్టాండ్ పరిసరాలు**
**-కంపుకొడుతున్న మురుగునీరు**
**-పట్టించుకోని సంబంధిత అధికారులు**








**ప్రజాపక్షం/పెనుబల్లి:** రోడ్డు ట్రాన్స్ పోర్ట్ సంస్థ (ఆర్టీసీ) ఈ బస్టాండ్ నుంచి వచ్చే ఆదాయం మీద పెట్టే శ్రద్ధ ప్రయాణికులకు సరైన సౌకర్యాలు కల్పించడం మీద దృష్టి సారించడం లేదు. ఒక జాతీయ, మరో రాష్ట్రీయ రహదారి కూడలిలో ఈ బస్టాండ్ ఉండడంతో ప్రతిరోజూ వందలాది బస్సులు తిరుగుతుంటాయి. వేలాది మంది ప్రయాణికులు ప్రయాణిస్తుంటారు. వ్యాపార సముదాయం,సైకిల్ స్టాండు,హోటల్ ఇతరత్రా వనరుల నుంచి ఆర్టీసీ లక్షలాది రూపాయల ఆదాయం సమకూర్చుకొంటుంది. తెలంగాణా, ఆంధ్రప్రదేశ్, ఛత్తీస్గఢ్ మూడు రాష్ట్రాలతో సంబంధాలు ఉన్న ప్రయాణికులు నిత్యం సేవలు పొందుతుంటారు. ఆనాటి ముఖ్యమంత్రి స్వర్గీయ జలగం వెంగళరావు సొంత మండలం కావడంతో రెండు ముఖ్యమైన రహదారుల కూడలిలో రెండెకరాల స్థలాన్ని సేకరించి విశాలమైన బస్టాండును నిర్మించారు.ఆర్టీసీ సిబ్బంది విశ్రాంతి తీసుకోవడానికి అనుకూలంగా బస్టాండ్ పైన గదులు కూడా నిర్మించారు. విశాలమైన స్థలం ఉండడంతో బస్టాండ్లో కింద ఉన్న గదులలో హోటల్ నడుస్తోంది. అంతేగాక ఒక సైకిల్ స్టాండ్, జాతీయ, రాష్ట్రీయ రహదారుల వెంట 14 వ్యాపార దుకాణాలను కూడా నిర్మించారు. వ్యాపార నిర్వాహకుల నుంచి డిపాజిట్లే కాక నెలవారీగా లక్షల్లో ఆదాయాన్ని ఆర్టీసీ పొందుతుంది. ఈ బస్టాండ్ నిర్వహణ సత్తుపల్లి డిపో మేనేజర్ పరిధిలో ఉంటుంది. ఇంత ఆదాయం వస్తున్నా వర్షపు నీరు బయటకు పోయే ఏర్పాట్లు కూడా చేయలేకపోతున్నారు. మొక్కల పెంపకం (గార్డెనింగ్) ఆసక్తి చూపరు. ఎప్పుడో 1978 లో బస్టాండ్ కట్టినప్పుడు సుమారు 50 ఏళ్ల క్రితం బస్టాండ్ లోపల నిర్మించిన ఒకటి,రెండు మరుగుదొడ్లు, ముత్రశాలలు మాత్రమే ఇప్పటికీ కొనసాగుతున్నాయి. ఎన్నో రెట్లు ప్రయాణికులు పెరిగినా ఆర్టీసీ అధికారులు మరుగుదొడ్లు మూత్రశాలల మీద దృష్టే లేదు. యూరినల్స్ బస్టాండ్ నైరుతి భాగంలో ఉన్న విశాలమైన స్థలం వర్షాకాలంలో ఓ చెరువు మాదిరి ఏర్పడుతుంది. అందులో నుంచి వచ్చే దుర్గంధం ఎవరూ భరించలేరు. తెలియక ఏవైనా పశువులు అటువైపుగా వెళితే అందులో కూరుకుపోతాయి. అంత అధ్వానంగా ఉంది. ప్రయాణికుల రాకపోకల కోసం బస్టాండ్ ఉత్తర భాగంలో నిర్మించిన దారిలో వర్షాకాలం నడిచే అవకాశం ఉండదు. ముందు చూపుతో ఆనాటి పాలకులు నిర్మించిన ఈ బస్టాండ్ లో ప్రయాణికులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా వసతులు కల్పించడంలో అధికారులు వైఫల్యం చెందుతున్నారు. ఆదాయం మీద చూపించే శ్రద్ధ సౌకర్యాల కల్పన మీద లేదని విమర్శలు వస్తున్నాయి.

**తక్షణం సమావేశం ఏర్పాటు చేయాలి :**
**కాటినేని శ్రీనివాసరావు, సామాజిక కార్యకర్త**



సత్తుపల్లి డిపో మేనేజర్ స్థానిక ప్రజా ప్రతినిధులు, రాజకీయ పక్షాలు, ప్రజలతో తక్షణం సమావేశం ఏర్పాటు చేయాలి. ఆదాయ వివరాలు వెల్లడి చేసి బస్టాండ్ ఆవరణలో అన్ని రకాల సౌకర్యాలు సమకూర్చాలి. ఖాళీ ప్రదేశంలో పార్క్ ఏర్పాటు చేసి ఆహ్లాదకరమైన వాతావరణాన్ని కల్పించాలి. కొత్తగా మరుగుదొడ్లు, మూత్రశాలలు నిర్మించాలి.

# విజయవంతమైన అఖిల భారత యాదవ మహాసభ వన సమారాధన

**ప్రజాపక్షం/బూర్గంపాడు:** మండల వ్యాప్తంగా ఉన్న యాదవుల ఐక్యత సామాజిక చైతన్యం కోసం ఏర్పాటు చేసిన కార్తీకమాస వన సమారాధన కార్యక్రమం ఆదివారం మండల పరిధిలోని పుష్కర వనంలో ఘనంగా నిర్వహించారు. మండల కోఆర్డినేషన్ కమిటీ ఛైర్మన్ గల్లా నాగభూషయ్య యాదవ్, బూరం శ్రీనివాసరావు యాదవ్‌ల అధ్యక్షతన కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈకార్యక్రమానికి ముఖ్య అతిథులుగా అఖిల భారత యాదవ మహాసభ రాష్ట్ర ఉపాధ్యక్షులు మచ్చ శ్రీనివాసరావుయాదవ్, గోకుల కృష్ణ సేవా ట్రస్ట్ ఛైర్మన్ నాగ సీతారాములు యాదవ్, రాష్ట్ర యువజన ప్రధాన కార్యదర్శి వల్లపు యాకయ్య యాదవ్, ఖమ్మం జిల్లా గౌరవాధ్యక్షులు మేకలపల్లి బాబు యాదవ్, ఖమ్మం జిల్లా అఖిల భారత యాదవ మహాసభ యువజన జిల్లా అధ్యక్షులు చెప్పారు సింహాద్రి యాదవ్, తారపాక శ్రీకృష్ణ మందిర్ అధ్యక్షులు జోనేబోయిన రామారావుయాదవ్, అఖిల భారత యాదవ మహాసభ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా యువజన అధ్యక్షులు గొడపర్తి రాంబాబు యాదవ్‌లు హాజరయ్యారు. వారిని శాలువాలతో ఘనంగా సత్కరించి మెమొంటో అందజేశారు. ఈకార్యక్రమంలో బిసి సంఘం జిల్లా ఉపాధ్యక్షులు చంద్రశేఖర్ యాదవ్, అఖిల భారత యాదవ సభ జిల్లా ఉపాధ్యక్షులు అల్లాడి పుల్లారావు యాదవ్, యాదవ సంఘం నాయకులు గోసు రామారావు, లింగరాజు, మార్తి శ్రీనివాసరావు యాదవ్, లింగయ్య యాదవ్, మట్టపల్లి సాగర్ యాదవ్, పృథ్వీ యాదవ్, దేవేందర్ యాదవ్, మల్లు బాబు యాదవ్, అఖిల భారత యాదవ మహాసభ మండల అధ్యక్ష, కార్యదర్శులు చేతుల పెదవీర్రాజు యాదవ్, దేగల ధర్మయ్య యాదవ్, మండల కోఆర్డినేషన్ కమిటీ సభ్యులు నరసింహారావు యాదవ్, చేతుల వీర్రాజు, బుస్కాని నరేష్ యాదవ్. జక్కుల రాంబాబు యాదవ్, శ్రీలం బ్రదర్స్ యాదవ్, చంద్రసేన యాదవ్, బొడ్డు నాగరాజు యాదవ్, పాండు యాదవ్, రాధాకృష్ణ యాదవ్, పాండవుల దర్గయ్య యాదవ్, పిడుగు కొండలరావు యాదవ్, వెంకట రామారావు యాదవ్, బూరం మల్లేస్ యాదవ్, బండారు మహేష్ యాదవ్, చేతుల ఆనంద్ యాదవ్, శ్రీనివాసరావు యాదవ్, కందుల రాము యాదవ్, నరసింహారావు యాదవ్, పిడుగు వంశీ యాదవ్, మహేష్ యాదవ్, వెంకటేష్ యాదవ్, మహిళలు, గ్రామ పెద్దలు, యువతీ యువకులు, చిన్నారులు తదితరులు పాల్గొన్నారు.



# అక్రమ కేసులను ఎత్తి వేయాలి

**ప్రజాపక్షం/కారేపల్లి:** ఈనెల 13వ తారీఖున అఖిల భారత రైతు కూలీ సంఘం ఏఐకేఎంఎస్ జిల్లా కార్యవర్గం ఆధ్వర్యంలో రైతు కూలీలతో ఖమ్మం కలెక్టరేట్ ముందు ధర్నా ప్రదర్శన నిర్వహించి కలెక్టర్‌కి రైతాంగ సమస్యలను పరిష్కరించాలని తుఫాన్ వల్ల నష్టపోయిన అన్ని రకాల పంటలను సర్వేలు చేసి నష్టపరిహారం చెల్లించాలని వివిధ డిమాండ్లతో కలెక్టర్‌కి వినతి పత్రాన్ని సమర్పించుకోవడానికి వెళ్లిన సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ రాష్ట్ర నాయకులు ఆవునూరి మదన్న, అఖిల భారత రైతు కూలీ సంఘం ఏఐకేఎంఎస్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు బజ్జూరి వెంకట్రామిరెడ్డి, వై ప్రకాష్, ప్రజా సంఘాల రాష్ట్ర నాయకులు కోలా లక్ష్మీనారాయణ, గౌరెపాటి రమేష్, ఎస్కే శుభానీలపై రేవంత్‌రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం అక్రమ కేసులను బనయించటాన్ని నిరసన తెలియజేస్తూ కారేపల్లి మండలం పరిధిలోని పేరుపల్లి గ్రామంలో ప్రభుత్వ దిష్టబొమ్మను దగ్ధం చేశారు. రైతులను అన్ని విధాలా ఆదుకుంటామని రైతు లేనిది రాజ్యం లేదన్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రైతాంగ సమస్యలను పరిష్కరించకపోగా అక్రమ కేసులు పెట్టడం ఎంత వరకు న్యాయమని అన్నారు. ఈసందర్భంగా ఏఐకేఎంఎస్ జిల్లా కార్యదర్శి వై ప్రకాష్ మాట్లాడుతూ ప్రభుత్వాలు రైతుల సమస్యలను పరిష్కరించాలని, అక్రమ కేసులను ఎత్తి వేయాలని డిమాండ్ చేశారు. లేనియెడల భవిష్యత్తులో జరిగే ఆందోళనకు ప్రజా పోరాటాలకు ప్రభుత్వమే బాధ్యత వహించవలసి వస్తుందని అన్నారు. ఈకార్యక్రమంలో జిల్లా నాయకులు కంచర్ల శ్రీనివాస్‌రెడ్డి, మండల నాయకులు అలం గురవయ్య, చంద్రయ్య, సుగుణ, వై జానకి, నాగేశ్వరరావు, కోటేష్, సంపత్, తదితరులు పాల్గొన్నారు.



# రామయ్య కుటుంబానికి ఆర్థికసాయం



**ప్రజాపక్షం/ఆళ్లపల్లి:** మండల పరిధిలోని రాఘవాపురం గ్రామ పంచాయతీలో గల కర్నెగూడెం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్త కొమరం రామయ్య ఈనెల 4వ తేదీన అనారోగ్య సమస్యలతో మృతి చెందా రు. ఈ విషయం స్థానిక నాయకుల ద్వారా తెలుసుకున్న పినపాక ఎంఎల్‌ఏ పాయం వెంకటేశ్వర్లు ఆ కుటుంబానికి ఆర్థిక సహాయంగా రూ 5వేలను స్థానిక నాయకుల ద్వారా అందించారు. ఈకార్యక్రమంలో మాజీ ఎంపీపీ పడిగ సమ్మయ్య, ఆళ్లపల్లి మండల కాంగ్రెస్ పార్టీకో ప్రచార కమిటీ అధ్యక్షులు వాసం శ్రీకాంత్‌లు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు నాయకులకు ఏ కష్టం వచ్చిన మన ఎంఎల్‌ఏ ఎప్పుడు అందుబాటులో ఉంటూ మనకు అండటా ఉంటారని, ఎవరు అధైర్యపడవద్దని తెలిపారు. ఈకార్యక్రమంలో మండల సీనియర్ నాయకులు గొగ్గేల కాంత్, ఎస్సీ సెల్ అధ్యక్షులు నులకతాటి శ్రీను, నాయకులు చంద రాంబాబు, సుతారి కృష్ణ, కొమరం రామూర్తి, పడిగ రామారావు, తదితరులు పాల్గొన్నారు.

# సిపిఐ ఆధ్వర్యంలో విరాళాల సేకరణ



**ప్రజాపక్షం/అశ్వాపురం:** మల్లెల మడుగు గ్రామ పంచాయితీలో ఇంటింటికి సిపిఐ ప్రతి ఇంటికి వెళ్లి కరపత్రాలు పంచుతూ విరాళాలు సేకరించారు. ఈసందర్భంగా సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కమటం వెంకటేశ్వరరావు మాట్లాడుతూ 1925 డిసెంబర్ 26న ఆవిర్భవించిన భారత కమ్యూనిస్టు పార్టీ, భారత గడ్డపై సిపిఐ 100 ఏళ్ళు పూర్తి చేసుకున్నదని తెలిపారు. భారతదేశానికి సంపూర్ణ స్వతంత్రం కావాలని తొలత గర్జించిన ఏకైక పార్టీ సిపిఐ అని, దేశ వ్యాప్తంగా ఉత్సవాలు ఉత్సాహభరితంగా జరుగుతున్నాయని తెలిపారు. ఆనాటి నుండి నేటి వరకు అనేక ప్రజా ఉద్యమాలు చేసి ప్రజల మన్ననలు పొందిన ఏకైక పార్టీ సిపిఐ అని స్పష్టం చేశారు. అశ్వాపురం మండలంలో ప్రజలంతా ఖమ్మంలో జరిగే బహిరంగ సభలో వేలాదిగా పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో సిపిఐ మండల సహాయ కార్యదర్శులు కమటం వీరన్న, దంతాల జగదీష్, కమటం మనోజ్, బుర్రి దేవేందర్, కాశబోయిన నరేష్, తదితరులు పాల్గొన్నారు.

# మెనూ ప్రకారం భోజనం అందించాలి



**ప్రజాపక్షం/ములకలపల్లి:** ప్రభుత్వ వసతి గృహాల్లో విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం పెట్టాలని ఎస్ఎఫ్ఐ మండల నాయకులు ముదిగొండ ప్రశాంత్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం మండల కేంద్రంలోని ఎస్సీ బాయ్స్ హాస్టళ్లను ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో సందర్శించి, విద్యార్థులను సమస్యలు అడిగి తెలుసుకొని విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ హాస్టళ్లలో నెలకొన్న విద్యార్థుల సమస్యలు రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. హాస్టల్స్ విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం పెట్టని అధికారులపై తక్షణమే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. విద్యార్థులకు ఎటువంటి అనారోగ్యం ఇబ్బందులు ఎదురైనప్పుడు వార్డెన్ అందుబాటులో ఉండి విద్యార్థులకు మెరుగైన వైద్యం అందించాలని డిమాండ్ చేశారు. హాస్టల్స్‌ను ఎప్పటికప్పుడు జిల్లా స్థాయి అధికారులు పర్యవేక్షించాలని తెలిపారు. ఈకార్యక్రమంలో నాయకులు సంజయ్, రాము, సాగర్, సాయి, వినిత్, తదితరులు పాల్గొన్నారు.

# పౌష్టికాహారంపై అవగాహన



**ప్రజాపక్షం/ములకలపల్లి:** ములకలపల్లి గుడ్ షెఫర్డ్ సంస్థ ఆధ్వర్యంలో ఆదివారం సుమారు 80 మంది బాలికలు, కౌమార బాలికలకు ఆరోగ్యపరమైన అంశాలపై, పౌష్టికాహారంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈకార్యక్రమంలో వైద్య సిబ్బంది రమాదేవి పాల్గొని వారికి పౌష్టికాహారం యొక్క ప్రాముఖ్యత ఆరోగ్య సంరక్షణ పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. అదే విధంగా రుతుక్రమ సమయంలో పాటించవలసిన పరిశుభ్రతపై కిశోర బాలికలకు వివరించారు. యుక్త వయసులో శారీరకంగా మానసికంగా ఎదుగుదలకు సంబంధించి సంతులిత ఆహారాన్ని తీసుకోవాలని వివరించారు. ఈ కార్యక్రమంలో గుడ్ షెఫర్డ్ సిస్టర్స్ ఉదయ దీప్తి, రాజ్యం, బెనూషియా సంస్థ సిబ్బంది సుజాత, సాగర్, నాగరాజు, సందీప్, బాలరాజు, తదితరులు పాల్గొన్నారు.

# ఆపదలో ఉన్నవారికి అండగా నిలవాలి





**-అన్ని వర్గాలకు తోడుగా ఉండాలి**
**-వైరాలో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు**



**ప్రజాపక్షం/వైరా:** ఉమ్మడి తెలుగు రాష్ట్రాల్లో కమ్మ జాతి ఔన్నత్యాన్ని చాటి చెప్పిన ఘనత మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారక రామారావు అని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. వైరా మున్సిపాలిటీ పరిధిలోని సోమవరం గ్రామ సమీపంలోని మామిడి తోటలో కమ్మజన సేవా సమితి ఆధ్వర్యంలో వన సమారాధన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ వనసమారాధన కార్యక్రమంలో రాష్ట్ర వ్యవసాయ శాఖమంత్రి తుమ్మల నాగేశ్వరరావు, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ కమ్మ కులస్థులు ఐక్యంగా ఉండి సమాజాభివృద్ధికి పాటుపడాలని కోరారు. కమ్మ కులస్థులు ఏ రంగంలో ఉన్న కమ్మ జాతి అభివృద్ధి కోసం పనిచేయాలని కోరారు. కమ్మజాతి ఔన్నత్యాన్ని చాటిచెప్పిన మహానుభావుడు మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారక రామారావు అని అన్నారు. తాతల తండ్రుల నాటి నుంచి కమ్మ జాతికి గౌరవమైన పేరు ఉంది. గ్రామీణ ప్రాంతాల నుంచి రైతుగా కార్పొరేట్ వ్యవస్థల్లో సీఈవోలుగా పరిశ్రమలు స్థాపించి అన్ని వర్గాలకు సముచిత స్థానం కల్పించిన ఘనత కమ్మ కులస్తులదేనని అన్నారు. కమ్మ కులస్తులు ఇతర కులాల అన్ని వర్గాలను గౌరవించే విధంగా ఉండాలి. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో తన హయంలోనే అన్ని రంగాల్లో అభివృద్ధి జరిగిదని అన్నారు. వైరా ప్రాజెక్టులకు సీతారామ ప్రాజెక్ట్ ద్వారా గోదావరి జలాలను అందించానని అన్నారు. జిల్లాలో గ్రీన్‌ఫీల్డ్ హైవే రహదారులు నిర్మించి జిల్లాను అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తున్నానని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, కట్టా కృష్ణార్జున్‌రావు, అడపా రామకోటయ్య, చింతనిప్పు రాంబాబు, సూర్యదేవర శ్రీధర్, ఏనుగు హనుమంతరావు, చెరుకూరి కిరణ్, కొల్లి రమేష్, పొదిలి హరినాథ్, కర్నాటి హనుమంతరావు, కొమ్మినేని అశోక్, పలువురు కమ్మజన సేవా సమితి సంఘం నాయకులు పాల్గొన్నారు.

# ఉన్ని దుస్తులకు పెరిగిన గిరాకీ..!



**ప్రజాపక్షం/కల్లూరు:** గత మూడు నాలుగు రోజుల నుంచి జిల్లాలో చలి పంజా విసురుతుంది. ముఖ్యంగా రాత్రి 7 గంటల నుంచి ఉదయం 8 గంటల వరకు చలి పులి వణికిస్తోంది. ఆ సమయంలో బయటకు రావాలంటే భయపడుతున్నారు. రుతుపవనాలు తిరోగమనములో ఇలాంటి పరిస్థితులు ఉంటాయని వాతావరణ శాఖ హెచ్చరిక చెబుతోంది. చలి కారణంగా కల్లూరు పట్టణవాసులు తోపాటు పల్లెవాసులు ఉన్ని దుస్తులు కొనుగోలు చేసుకునేందుకు ఆసక్తి చూపుతున్నారు. మండల పరిధిలోని, మున్సిపాలిటీ పరిధిలోని పుల్లయ్య బంజర, కృష్ణయ్య బంజర, ఖాన్ ఖాన్ పేట తో పాటు చెన్నూరు పెద్ద కోరుకొండి ,చిన్న కోరుకొండి, లింగాల, ముచ్చవరం తదితర గ్రామ ప్రజలు సాయం సమయంలో కొనుగోలు చేసుకునేందుకు కల్లూరుకు చేరుతున్నారు. ఈ సమయంలో ఉత్తరప్రదేశ్, మధ్యప్రదేశ్, రాజస్థాన్ రాష్ట్రాల నుంచి ఉన్ని దుస్తుల వ్యాపారస్తులు దుకాణాలను తెరిచారు. సమయంలో స్వెటర్లకు, మంకీ క్యాపులు, తదితర ఉన్ని దుస్తులకు గిరాకి పెరిగింది. ఇదే సమయంలో వారు ధరలు పెంచి అదనపు బాదుడు బాదుతున్నారు. వినియోగదారులకు జేబులకు చిల్లి పొడుస్తూ వ్యాపారస్తులు సొమ్ము చేసుకుంటున్నారు.

# అధిక వర్షాలతో పత్తి పంట తొలగింపు



**ప్రజాపక్షం/కల్లూరు:** కల్లూరు మండల పరిధిలోని చిన్న కోరుకొండి ,పెద్ద కోరుకొండి, చెన్నూరు, దారుక బంజర్ తదితర గ్రామాలలో వర్షాల వలన తెగుళ్లు సోకి పత్తి కాయలు నల్లగా మారడంతో రైతు దిగాలుతో కన్నీటితో పత్తి పంటను తొలగిస్తున్నారు. చిన్న కోరుకొండి ,పెద్ద కోరుకొండి దారుక బంజర్ తదితర గ్రామాలలో రైతులు అధిక వర్షాలతో తెగుళ్ళ సోకి చేతికి అందే దశలో కాయ నల్లగా మారి పత్తి అనుకూలంగా లేకపోవడంతో రైతులు ఆయా గ్రామాలలో సుమారుగా 500 ఎకరాలలో తొలగించారు. ఇప్పటివరకు ఒకసారి తీసిన పత్తి కి కూడా ధర కూడా అనుకూలంగా లేకపోవడం తేమతంటా తో అనుకూలంగా లేకపోవడం రైతు కన్నీరు మున్నీరుఅవుతూ పత్తి పంటను తీసేస్తున్నారు. ఈ సంవత్సరం అధిక వర్షాలు రైతును నట్టేట ముంచాయి. కలిసిరాలి కాలంతో దుఃఖాన్ని మిగిల్చాయి. ఇప్పటివరకు ఎకరాకు సుమారుగా పత్తి పంటకు 50 వేలు పెట్టుబడి పెట్టగా సొంత రైతులు కౌలు రైతులు పూర్తిగా కు కూలీలతో పీకేస్తున్నారు.

# అభివృద్ధి, సంక్షేమం కాంగ్రెస్‌తోనే సాధ్యం

**మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి**



**ప్రజాపక్షం/ఇల్లందు:** తెలంగాణ రాష్ట్రంలో అబివృద్ధి సంక్షేమం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమవుతుందని తెలంగాణ రాష్ట్ర గృహ నిర్మాణ, రెవెన్యూ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. ఆదివారం ఇల్లందు పట్టణంలో 2, 3, 5, 12, 13 వార్డులలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని శంకుస్థాపనలు చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇందిరమ్మ ప్రభుత్వంలో మొదటి దఫాలో తెలంగాణ రాష్ట్రంలో ఐదు లక్షల ఇండ్లను ప్రతి నియోజకవర్గంలో 3500 ఇండ్లకు శంకుస్థాపనలు జరిగాయని, అతి త్వరలో వాటి ప్రారంభం కూడా జరిగాయని అతి త్వరలో వాటి ప్రారంభం కూడా జరుగుతుందన్నారు. రాష్ట్రంలో ఏ ఎన్నికలు జరిగినా ప్రజలు కాంగ్రెస్ పార్టీని ఆదరిస్తారని అన్నారు. రాష్ట్రంలో సంక్షేమ అభివృద్ధి రెండు కళ్ళల నడుస్తుందన్నారు. రాష్ట్రంలో అభివృద్ధి కార్యక్రమాలకు నిధులను కేటాయిస్తూ అభివృద్ధి పనులకుశ్రీకారం చుడుతున్నామన్నారు. ప్రభుత్వ వైద్యశాలలో ఐసి ఆపరేషన్ గది, అంబులెన్స్ సౌకర్యం ఏర్పాటు చేయాలని ఐటీడీఏ పిఓ రాహుల్ కు మంత్రి ఆదేశాలు జారీ చేశారు. ప్రభుత్వ వైద్యశాలలో మెరుగైన సౌకర్యాలు ఏర్పాటు చేసి ప్రజలకు నమ్మకం కలిగించేలా వైద్య బృందం కృషి చేయాలన్నారు. నూతన 100 పడకల వైద్యశాల నిర్మాణాలను త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. అనంతరం ప్రభుత్వ వైద్యశాలలో వైద్య సేవలు అందిస్తున్న వైద్యులకు సిబ్బందికి ప్రశంస పత్రాలను అందించారు. ఈకార్యక్రమంలో మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యులు పోరిక బలరాం నాయక్, ఎంఎల్‌ఏ కోరం కనకయ్య, ఎస్పీ రోహిత్ రాజ్, ఆర్డీవో మధు, డిసిహెచ్ఎస్ రవి బాబు, మార్కెట్ కమిటీ ఛైర్మన్ బానోత్ రాంబాబు, కాంగ్రెస్ నాయకులు మడుగు సాంబమూర్తి, దమ్మాలపాటి వెంకటేశ్వరరావు, యదనపల్లి అనసూర్య, బోళ్ల సూర్యం, చిల్ల శ్రీనివాస్, దొడ్డా డానియల్, మండల రాము, తదితరులు పాల్గొన్నారు.

# 150 కిలో వాట్ల రూఫ్‌టాప్ సోలార్ ప్రాజెక్ట్ ప్రారంభోత్సవం




**ప్రజాపక్షం/ఇల్లందు:** టేకులపల్లి కాలనీలో నూతనంగా ఏర్పాటు చేసిన 150 కిలో వాట్ల రూఫ్ టాప్ ఆన్‌గ్రిడ్ సోలార్ ప్రాజెక్ట్‌ను ఆదివారం సింగరేణి ఛైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ ఎన్ బలరాం నాయక్ ప్రారంభించారు. అనంతరం ఛైర్మన్, డైరెక్టర్ పిపికె వెంకటేశ్వర్లు, డైరెక్టర(ఓపి)యల్ వి సూర్యనారాయణ, సోలార్ ప్లాంట్ నిర్మాణం, పనితీరు, ఉత్పత్తి సామర్థ్యం వంటి అంశాలను ప్రత్యక్షంగా పరిశీలించి ఇంజనీరింగ్ అధికారుల నుండి వివరాలు తెలుసుకున్నారు. తరువాత సిఎండీ పెగళ్ళపాడు లైబ్రరీ నిర్మాణానికి భూమిపూజ కార్యక్రమానికి పాల్గొన్నారు. అనంతరం అక్కడ ప్రజలతో మాట్లాడి లైబ్రరీ పనులు త్వరగా జరిగేలాచుడాలన్నారు. తరువాత ఇల్లందు ఏరియా జిఎం వి కృష్ణయ్యని సోలార్ ప్రాజెక్ట్‌కు సంబంధించిన సాంకేతిక అంశాలు, శక్తి ఆదా సామర్థ్యం, భవిష్యత్ విస్తరణ ప్రణాళికలపై విస్తృతంగా చర్చించారు. ఈకార్యక్రమంలో జిఎం ఫైనాన్స్ సుబ్బారావు, ఎస్ఓటూ జియం డి రామస్వామి, ఏరియా ఇంజనీర్ నరసింహారాజు, కెఓ సిపిఓ గోవిందారావు, డిజియం(పర్సనల్)అజ్మీర తుకారాం, డిజియం(సివిల్)రవికుమార్, డి జియం ఐఇడి ప్రభాకర్, డిజియం(వర్క్ షాప్)నాగరాజు, తదితరులు పాల్గొన్నారుపాల్గొన్నారు.

# సామినేని హంతకులను తేల్చండి




**-ప్రజాస్వామిక వాదులతో కలిసి ఆందోళన**
**-భట్టి ఒత్తిడి మేరకే విచారణలో జాప్యం**
**-మీడియా సమావేశంలో సిపిఎం నేత పోతినేని**

**ప్రజాపక్షం/ఖమ్మం :** సిపిఎం రాష్ట్ర నాయకులు చింతకాని మండలం పాతర్లపాడు గ్రామానికి చెందిన సామినేని రామారావు హత్య జరిగి 17 రోజులు అవుతున్న దోషులెవరో ఎందుకు తేల్చడం లేదని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్‌రావు ప్రశ్నించారు. హత్య జరిగి 17 రోజులు అవుతున్నా పోలీసులు సరిగ్గా పట్టించుకోవడం లేదని ఇందుకు నిరసనగా సిపిఎం ఆందోళన కార్యక్రమాలను కొనసాగిస్తుందని ఆయన తెలిపారు. ఆదివారం స్థానిక సిపిఎం కార్యాలయంలో జరిగిన మీడియా సమావేశంలో సుదర్శన్‌రావు మాట్లాడుతూ పోలీస్ శాఖ నిర్లక్ష్యాన్ని నిరసిస్తూ ఉద్యమ కార్యాచరణ చేపట్టామని ఇందులో భాగంగా 19వ తేదీన కాంగ్రెస్, బిజెపి, కాంగ్రెస్సేతర పక్షాలతో కలిసి రౌండ్ టేండ్ సమావేశం ఏర్పాటు చేస్తున్నామని ఆయన ప్రకటించారు. ఈ పోరాటంలో ప్రజాస్వామ్య శక్తులు కలిసి రావాలని సుదర్శన్‌రావు విజ్ఞప్తి చేశారు. నేరస్తులను అరెస్టు చేసేంత వరకు ఉద్యమిస్తామని ఆయన తెలిపారు. అధికార పార్టీ ఒత్తిడి ముఖ్యంగా ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క జోక్యం కారణంగానే విచారణలో జాప్యం జరుగుతుందని ఆరోపించారు. సామినేని హత్య కేసును పక్కదారి పట్టించేలా పోలీసులు వ్యవహరిస్తున్నారని అసలు దోషులను వదిలి ఇతరులను ప్రశ్నిస్తున్నారని ఆయన తెలిపారు. హత్య జరిగిన రోజునే రామారావు సతీమణి స్వరాజ్యం హంతకులెవరో ఫిర్యాదు చేశారని కానీ ఈరోజు వరకు దానిపై పోలీసులు స్పందించడం లేదన్నారు. ఈ హత్య వెనక రాజకీయం ఉందంటే వారిపైనే కేసులు నమోదు చేస్తామని సిపి హెచ్చరించడం కేసును తప్పుదోవ పట్టించడమేనన్నారు. ఈ మీడియా సమావేశంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు బండి రమేష్, కళ్యాణం వెంకటేశ్వరరావు, నాయకులు మాదినేని రమేష్, పొన్నం వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# బేతుపల్లి చెరువులో పడి వ్యక్తి మృతి



**ప్రజాపక్షం/సత్తుపల్లి:** మండల పరిధిలోని బేతుపల్లి పెద్ద చెరువులో పడి వ్యక్తి మృతి చెందిన సంఘటన ఆదివారం చోటు చేసుకుంది. చేపల సోసైటి సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం... మండల పరిధిలోని రామానగరం గ్రామానికి చెందిన పిల్లి ఆనందరావు (36) బేతుపల్లి చేపల సోసైటిలో సభ్యుడుగా ఉన్నాడు. ఆదివారం చేపల వేటకు వెళ్ళిన ఆనందరావు దర్మాకుల్ తెప్ప ద్వారా చెరువులో చేపల వేట కొనసాగిస్తుండగా, ప్రమాదవశాత్తు అతను విసిరిన వలలో అతనే చిక్కుకుని నీటిలో మునిగి మృతి చెందాడని సొసైటి బాద్యులు తెలిపారు. ఆనందరావు భార్య మణి కూలి పనులు చేస్తుంది. ఇతనికి ఇద్దరు కుమార్తెలు, పెద్ద కుమార్తె ధనూష డిగ్రి మొదటి సంవత్సరం చదువుతుండగా, చిన్న పాప ప్రియదర్శిని ఇంటర్ మీడియట్ చదువుతుంది.

# సాహిత్యం సామాజిక వాస్తవికతను ప్రతిబింబించాలి



-మట్టిపువ్వు పుస్తకావిష్కరణ సభలో ప్రొ।। జయధీర్



ప్రజాపక్షం/ఖమ్మం : సాహిత్యం సామాజిక వాస్తవికతను ప్రతిబింబిస్తూ సమతుల్యతను వ్యక్త పర్చాలని ప్రముఖ సాహితీవేత్త, ప్రొ।। జయధీర్ తిరుమలరావు సూచించారు. సాహిత్యం ప్రజాస్వామికరించబడాలని వర్గ దృక్పథంతో చరిత్రను స్వీకరణ చేయాలని ఆయన కోరారు. ఎన్. తిరుమల్ రచించిన మట్టిపువ్వు పుస్తకావిష్కరణ సభ ఆదివారం స్థానిక జెడ్పి మీటింగ్ హాల్‌లో జరిగింది. మట్టిపువ్వు పుస్తకాన్ని పలువురు కవులతో కలిసి ప్రొ।। జయధీర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వీయ జీవిత వచనంలో రాయడం అవసరమని పాఠకులను దృష్టిలో ఉంచుకుని రచనలు సాగించాలన్నారు. ప్రతి రచన ఈ సమాజానికి ఉపయోగపడేలా ఉండాలని తన రచన ప్రజలకు చేరేవిధంగా ఉండడంతో పాటు ఆకట్టుకునేవిధంగా రచనలు చేయాలన్నారు. ఆధునిక యుగంలో సెల్‌ఫోన్, ఫేస్‌బుక్‌లే కాకుండా పుస్తక పఠనం కూడా ఒక వ్యాపకంగా మార్చుకోవాలన్నారు. ఈ సభలో సాహిత్య అకాడమీ మాజీ చైర్మన్ జూలూరి గౌరీశంకర్ మాట్లాడుతూ సమాజం పట్ల అవగాహన కలిగి పోరాటాల నుంచి ఎదిగిన రచయిత తిరుమల్ మట్టిపువ్వు పుస్తకాన్ని ఆవిష్కరించడం అభినందనీయమన్నారు. ఈ సభకు హనీఫ్ అధ్యక్షత వహించగా ప్రముఖ కవి మువ్వా శ్రీనివాసరావు, ప్రజా రచయిత జీవన్, డా।। దిలావర్, గూడూరు మనోజ, న్యూడెమోక్రసీ నాయకులు ఆవునూరి మధు, కవులు లెనిన్ శ్రీనివాస్, ఆంజనేయులు, కపిల రాంకుమార్ తదితరులు పాల్గొన్నారు.

# గాంధీజీ బ్యాంక్‌కు దుస్తుల వితరణ



ప్రజాపక్షం/ మధిర : ప్రముఖ సంఘ సేవకుడు లంకా కొండయ్య ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మహాత్మాగాంధీ పాత బట్టల కేంద్రంకు దాతలు దుస్తులను వితరణగా అందించారు. ఆదివారం మధిర పట్టణం ఆజాద్ రోడ్డులోని లంకా కొండ స్వగృహం నందు జరిగిన కార్యక్రమంలో పట్టణానికి చెందిన రజక సంఘం సభ్యులు ఖమ్మంపాటి రాంబాబు పాత బట్టలను వితరణగా అందచేశారు. ఈ సందర్భంగా లంకా కొండయ్య మాట్లాడుతూ ఎంతో మంది దాతలు తమ ఔదార్యాన్ని చాటుతూ లంకా సేవా ఫౌండేషన్ ద్వారా అనేక సేవా కార్యక్రమాలకు సహాయ సహకారాలందిస్తున్నారని, ప్రతిఒక్కరూ సేవాదృక్పథంతో ఎదుటి వారికి తమకు తోచిన విధంగా సహాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సేవా ఫౌండేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# పలువురికి డాక్టర్ కోటూరి మానవతారాయ్ పరామర్శ



ప్రజాపక్షం/సత్తుపల్లి: ఐ.ఎన్.టి.యు.సి సెంట్రల్ కౌన్సిల్ సెక్రటరీ, సత్తుపల్లి లారీ ఓనర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు రావి నాగేశ్వరరావు అత్త జ్యేష్ఠ సత్యవతికి కాలు విరగ్గా విషయం తెలుసుకున్న కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మానవతారాయ్ ఆదివారం కిష్టారం గ్రామంలోని రావి నాగేశ్వరావు నివాసానికి చేరుకుని సత్యవతిని పరామర్శించారు. అనంతరం అదే గ్రామంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు దోసపాటి శ్రీనివాసరావు, జ్యేష్ఠ లోకేశ్వరరావు తదితరులను కలిసి పరామర్శించి, ఆరోగ్య వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఐ.ఎన్.టి.యు.సి సెంట్రల్ కౌన్సిల్ సెక్రటరీ, సత్తుపల్లి లారి ఓనర్స్ అసోసియేషన్ అధ్యక్షులు రావి నాగేశ్వరరావు, మాజి ఎంపిటిసి ఐ కృష్ణ, సత్తుపల్లి పట్టణ మైనారిటీ నాయకులు ఫజల్ రహ్మాన్ బాబా, కాంగ్రెస్ నాయకులు గాలంకి భాస్కరరావు, సత్తుపల్లి సీనియర్ కాంగ్రెస్ నాయకులు బచ్చు వెంకటేశ్వరరావు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు బలుసుపాటి వెంకటేశ్వరావు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు సమ్మద్, బిసి యువజన సంఘం నాయకులు నిమ్మగడ్డ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల సేవలు వెలకట్టలేనిది

- మధిర ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా జాతీయ పత్రికా దినోత్సవం




ప్రజాపక్షం/మధిర : సమాజంలో జరుగుతున్న పరిస్థితులను, సమస్యలను ఎప్పటికప్పుడు ప్రజలను చైతన్యపరుస్తూ తమ ప్రాణాలను సైతం లెక్క చేయకుండా సమాజ శ్రేయస్సుకు పాటుపడుతున్న జర్నలిస్టుల సేవలు వెలకట్టలేనిదని మధిర ప్రెస్‌క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు జివి. అరుణ్ పేర్కొన్నారు. ఆదివారం మధిర పట్టణం మెయిన్‌రోడ్డులోని మధిర ప్రెస్ క్లబ్ కార్యాలయంలో జాతీయ పత్రికా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేసి జాతీయ పత్రికా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ 1966లో ప్రెస్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా ఏర్పాటు జరిగిందని, సమాజంలోని ఫోర్త్ ఎస్టేట్ అయిన పత్రికలకు స్వేచ్ఛ ఉన్నప్పుడే ప్రజా సమస్యలు పరిష్కారమవుతాయని, ఆ దిశగా ప్రతిఒక్కరూ పత్రికా స్వేచ్ఛను కాపాడాలని సూచించారు. ప్రభుత్వానికి, ప్రజలకు వారధిగా పనిచేస్తున్న జర్నలిస్టుల సంక్షేమానికి ప్రభుత్వం చొరవచూపాలన్నారు. ఎటువంటి స్వార్థం లేకుండా సమసమాజ స్థాపన కోసం జర్నలిస్టులు అహర్నిశలు కృషి చేయటం జరుగుతుందని తెలిపారు. గౌరప్రదమైన వృత్తిలో ఉన్న జర్నలిస్టులు ఐక్యంగా ఉంటూ ప్రజాక్షేత్రంలో ప్రజల కోసం పనిచేస్తూ వారి విలువైన సేవలందించాలని ఆకాంక్షించారు. అనంతరం జాతీయ పత్రికా దినోత్సవం సందర్భంగా మధిరలో గత కొంతకాలంగా సీనియర్ జర్నలిస్టులుగా పనిచేస్తున్న జివి, నాళ్ళ శ్రీనివాసరావు, కాకరపర్తి శ్రీనివాసరావులను ఘనంగా సన్మానించారు. మధిర ప్రెస్ క్లబ్ గౌరవాధ్యక్షులు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో కోశాధికారి కాకరపర్తి శ్రీనివాసరావు, ఉపాధ్యక్షులు వంగూరి గోపి, ప్రచార కార్యదర్శి అర్జున్, సహాయ కార్యదర్శులు బాణాల శంకరాచారి,కార్యవర్గ సభ్యులు కొంగర విజయ్, మోహన్‌రావు, విజయభాస్కర్, బట్ట గోవింద్ తదితరులు పాల్గొన్నారు.


# పేకాట స్థావరంపై పోలీసుల దాడి

ప్రజాపక్షం/కారేపల్లి:పేకాట ఆడుతున్న విశ్వసనీయ సమాచారం మేరకు కారేపల్లి మండలం లోని సూర్యా తండా గ్రామ శివారులో పేకాట స్థావరంపై కారేపల్లి పోలీసులు ఆదివారం దాడులు నిర్వహించడం జరిగిందని కారేపల్లి ఎస్ఐ గోపి తెలిపారు. పేకాట ఆడుతున్న వారి నుంచి రూ 23500 నగదు, మూడు సెల్ ఫోన్లు, ఒక బైక్‌ను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. పేకాట ఆడుతున్న వారిలో ఇద్దరు పరార్ కాగా ముగ్గురిని పోలీసులు అదుపులోకి తీసుకున్నట్లు పేర్కొన్నారు. పేకాట ఆడుతున్న వారిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. ఈ దాడుల్లో పోలీస్ సిబ్బంది ఓంకార్, వెంకన్న, సైదులు పాల్గొన్నారు.

# పత్తాలేని ప్లాస్టిక్ నిషేధం..!

-మండలంలో యథేచ్ఛగా ప్లాస్టిక్ వినియోగం
-ప్రమాదాల బారిన పడుతున్న మూగజీవాలు







ప్రజాపక్షం/జూలూరుపాడు: ప్లాస్టిక్ భూతం చాప కింద నీరులా పర్యావరణాన్ని కబళిస్తోంది. మన అవసరాలు తీరుస్తూ మన ఆరోగ్యాన్ని, భవిష్యత్తును ప్రశ్నార్థకం చేసేందుకు విస్తరిస్తోంది. విషవలయంలో ఇప్పటికే చాలావరకు మనకు మనం చిక్కుకున్నాం. ఇప్పటికైనా తేరుకోకపోతే మన భవిష్యత్తును మనమే నాశనం చేసుకున్న వాళ్ళమవుతాం. భద్రాద్రికొత్తగూడెం జిల్లాతో పాటు ఖమ్మం, కొత్తగూడెం జిల్లాలపై విషం కక్కుతున్న ప్లాస్టిక్ భూతం పై ప్రజాపక్షం ప్రత్యేక కథనం.....

ప్రజల దైనందిక జీవనంలో భాగమైన ప్లాస్టిక్ పర్యావరణాన్ని నాశనం చేస్తూ ప్రజలను విష వలయంలోకి నెడుతోంది. నింగి, నేల, గాలి, నీరులను కలుషితం చేస్తూ భవిష్యత్తును ప్రశ్నార్థకంగా చేస్తోంది.

**పెరిగిన ప్లాస్టిక్ వినియోగం....**

గ్రామాలలో ప్లాస్టిక్ వినియోగం పెరిగింది. గ్రామాల్లో నిషేధిత ప్లాస్టిక్ ను కిరాణం, వర్తక వాణిజ్య వ్యాపారులు తమ నిత్య వ్యాపారంలో అడ్డు అదుపు లేకుండా వినియోగిస్తున్నారు. ఫలితంగా ఎక్కడ చూసినా ప్లాస్టిక్ వ్యర్థాలే దర్శనమిస్తున్నాయి. పట్టణంలో కూడా ప్లాస్టిక్ ని షేధం అమలులో ఉన్నప్పటికీ వ్యాపారులు ఇష్టారాజ్యంగా వ్యవహరించి పాలిథిన్ కవర్లు విక్రయిస్తున్నారు. ప్లాస్టిక్ హోల్‌సేల్ షాపులపై ఇంతవరకు అధికారులు దృష్టిపెట్టిన దాఖలాలు లేవు, కిరాణం షాపు నుంచి సూపర్ మార్కెట్ వరకు ప్లాస్టిక్ విక్రయాలు యథేచ్ఛగా సాగుతున్నాయి.

**చలనంలేని అధికార యంత్రాంగం..**

ప్లాస్టిక్ వాడకం వలన పరిస్థితి భయానకంగా మారుతున్నా అధికార యంత్రాంగంలో ఎందుకు చలనం లేదో? అర్థం కాని ప్రశ్నగానే మిగిలిపోతుంది. ప్లాస్టిక్ వినియోగం వల్ల కలిగే అనర్థాలను ప్రజలకు వివరించి మార్పు తీసుకురావలసిన అధికారులు పర్యవేక్షణ చేసిన దాఖలాలు లేవు. ఈ విషయంలో మండలఅధికారులు అయితే చేసింది గుండుసున్న అనే చెప్పాలి. ప్రధాన మండల కేంద్రాల్లోని శివారు ప్రాంతాల్లో ఎక్కడ చూసిన ప్లాస్టిక్ కవర్లు, గ్లాసులు దర్శనమిస్తుంటాయి. జ్యూస్ పాయింట్లు, హోటల్లు, వివిధ రకాల షాపుల్లో వీటి వినియోగం నిత్య కృత్యమై పోయింది. ఏ చిన్న వస్తువు కొనుగోలు చేసిన పార్సిల్ చేయడం కోసం ప్లాస్టిక్ కవర్ అవసరంగా మారిపోయింది.

**మృత్యువాత పడుతున్న మూగజీవాలు..**

ప్రజలు వాడిపడేసే కవర్లలోని పండ్లను తినేందుకు వచ్చిన పశువులు పండ్లతో పాటు కవర్లు తింటున్నాయి. దీంతో పశువుల కడుపులోకి వెళ్ళిన ప్లాస్టిక్ విషంగా మారి అవి మృత్యువాత పడటం ఆందోళనకు గురి చేస్తున్నాయి. మరో వైపు వాడి పడేసిన ప్లాస్టి క్ వ్యర్థాలు పంట భూముల్లోకి తాగునీరు అందించే చెరువులు, కుంటల్లోకి చేరుకుంటూ జల కాలుష్యానికి కారణం అవుతోంది. ప్లాస్టిక్ నివారణపై యంత్రాంగం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తుందని విమర్శలు పర్యా వరణ శాస్త్రవేత్తల నుంచి వెల్లువెత్తుతున్నాయి.

**ఇప్పటికైనా స్పందించి మేల్కోవాలి...**

ప్లాస్టిక్ వినియోగంపై అటు అధికారులు, ఇటు ప్రజలు పూర్తిస్థాయిలో మేల్కోవాలి. రెండు చేతులు కలిస్తేనే చప్పట్లు మోగినట్లు ప్రజల అవగాహన, క్రమశిక్షణ, అధి కారుల శ్రద్ధ దాడులు నిషేధాజ్ఞలను అమలుకు నోచుకుంటాయన్నది నిర్వివాదాంశం. రెవిన్యూ, పంచాయతీ, పోలీస్, కస్టమ్స్ ల శాఖ అధికారులు సంయుక్తంగా దాడులు నిర్వహించి పరిస్థితిని అదుపులోకి తీసుకురావాలని పర్యావరణ ప్రేమికులు కోరుతున్నారు. అదే సమయం లో ప్రజల్లోన అవగాహన కల్పించి ప్లాస్టిక్ కవర్లని కాకుండా ప్లాస్టిక్ సంబంధించిన వాటిని పూర్తిస్థాయిలో తరిమికొట్టేందుకు చర్యలు చేపట్టేందుకు నడుం బిగించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

# అందని పెన్షన్ బకాయిలు..!

**ప్రజాపక్షం/ఖమ్మం :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంపై పెన్షనర్ల పోరాట ప్రక్రియ వివిధ దశలు దాటి మహా ధర్నాకు చేరుకుంది. 20 మాసాలుగా ఉద్యోగ విరమణ చేసిన ఉద్యోగులకు పెన్షన్ బకాయిలు రాకపోవడంతో ఇప్పటికే వివిధ రూపాలలో పెన్షనర్ సంఘాలు ఆందోళన నిర్వహించాయి. వినతి పత్రాలు ప్రజాప్రతినిధులకు ప్రత్యేక వినతులు, కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించాయి. అయినా ఫలితం రాకపోవడంతో అనేక మంది పెన్షనర్లు దిగులుతో అనారోగ్యం పాలవుతుండటం ఇప్పటికే కొందరు ప్రాణాలు కోల్పోవడం ఉద్యోగ విరమణ అనంతరం తాము అనుకున్న ప్రణాళికలకు సంబంధించి అమలు చేయలేకపోవడంతో ఆవేదనతో మరి కొంత మంది ఇబ్బందులు పడుతున్నారు. రాష్ట్ర ప్రభుత్వానికి అనేక సార్లు విజ్ఞప్తి చేసినా, చర్చలు జరపడం సమస్యకు పరిష్కార మార్గాన్ని చూపకపోవడంతో ఆందోళన బాట పట్టాల్సి వచ్చింది. 2024 మార్చి నుంచి ఉద్యోగ విరమణ చేసిన వారికి పింఛన్ బకాయిలు విడుదల కాలేదు. దాదాపు 30 ఏళ్ల పాటు ప్రభుత్వ ఉద్యోగులుగా విభిన్న రంగాల్లో సేవలు అందించిన వారికి ఉద్యోగ విరమణ అనంతరం పింఛన్ రావడం లేదు. రాష్ట్ర వ్యాప్తంగా తొమ్మిది వేల మంది ఉద్యోగులు పింఛన్ బకాయిల కోసం ఎదురు చూస్తున్నారు. ఇప్పటికే కాంట్రిబ్యూషన్ పెన్షన్ విధానాన్ని రద్దు చేయాలని పాత పెన్షన్ విధానాన్ని కొనసాగించాలని ఆందోళన చేస్తున్న ఉద్యోగులకు పింఛన్ బకాయిలు రాకపోవడం మూలిగే నక్కపై తాటిపండు పడినట్లయింది. ఉద్యోగ విరమణ తర్వాత పిల్లల పెళ్లిళ్లు, స్థిర నివాసాల ఏర్పాటుతో పాటు చాలా మంది ఉద్యోగ విరమణ చేసిన వారిని ఆరోగ్య సమస్యలు వెంటాడుతున్నాయి. దాదాపుగా రూ. 15వేల కోట్లు బకాయిలు ఉన్నట్లు అంచనా వేస్తున్నారు. గత ప్రభుత్వం ఉద్యోగ విరమణ వయస్సును 58 నుంచి 61కు పెంచింది. దీనితో 2024 మార్చి నుంచి పెద్ద సంఖ్యలో ఉద్యోగులు రిటైరయ్యారు. వీటితో పాటు ఈహెచ్ఎస్ ద్వారా నగదు రహిత చికిత్స కోసం కూడా పెన్షనర్లు చాలా కాలంగా పోరాడుతున్నారు. ఈహెచ్ఎస్ కార్డులు అమలు కాకపోవడంతో సరైన వైద్యం సరైన సమయంలో పొందలేకపోతున్నామన్న ఆవేదన పెన్షనర్లలో వ్యక్తమవుతుంది. పెన్షనర్ల బెనిఫిట్స్ విషయంలో ప్రభుత్వం ఎందుకు నిర్లక్ష్య వైఖరి అవలంభిస్తుందన్న ప్రశ్నకు ప్రభుత్వం వద్ద సమాధానం లేని పరిస్థితి. మేము దాచుకున్న డబ్బులు కూడా మాకు ఇవ్వరా అంటూ పెన్షనర్లు ప్రశ్నిస్తున్నారు. పెన్షనర్లకు



సంబంధించి జిపిఎఫ్ పొదుపుకు సర్వీసులో ఉన్నప్పుడు మాత్రమే వడ్డీ వర్తిస్తుంది. ఉద్యోగ విరమణ చేసి 20 మాసాలు కావస్తున్నా బెనిఫిట్స్ అందకపోవడంతో వడ్డీ కోల్పోతున్నామన్న ఆవేదన కూడా మరో పక్క వ్యక్తమవుతుంది. ముఖ్యంగా ఖజానా ఖాళీ మేము ఏమి చేయలేమన్న ప్రభుత్వ ధోరణిని నిరసిస్తూ నవంబర్ 17న ఇందిరా పార్కులో తెలంగాణ ప్రభుత్వ పెన్షనర్ల సంయుక్త కార్యాచరణ సమితి ఆధ్వర్యంలో మహాధర్నాకు పిలుపునిచ్చారు. అన్ని జిల్లాల నుండి పెద్ద సంఖ్యలో పెన్షనర్లు మహా ధర్నాకు హాజరు కానున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి పెన్షనర్ల బకాయిలను విడుదల చేయడంతో పాటు హెల్త్ కార్డులు, ఇతర సమస్యలను పరిష్కరించాలని కోరుతున్నారు.

### అనారోగ్యంతో ఇబ్బందులు పడుతున్నాం రూపాయి లేదు : లక్ష్మి సుజాత



41 ఏళ్ల పాటు ప్రభుత్వ ఉపాధ్యాయురాలిగా సేవలందించాను. ప్రధానోపాధ్యాయురాలిగా 2024 సెప్టెంబర్‌లో ఉద్యోగ విరమణ పొందాను. నా చేతిలో రూపాయి లేదు. నేను నిర్వర్తించాల్సిన బాధ్యతలు చాలా ఉన్నాయి. పింఛన్ బకాయిలతో కుటుంబ ఆర్థిక పరిస్థితులు మెరుగుపర్చుకుందామనుకున్నాం. 14 మాసాలు గడిచినా రూపాయి రాకపోవడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నాం. ఇప్పటికైనా పెన్షనర్ల బకాయిలను చెల్లించాలని కోరుతున్నాను.

### ప్రభుత్వ స్పందన సరిగ్గా లేదు : మేరీ ఏసుపాదం



పెన్షనర్ల సమస్యల పట్ల ప్రభుత్వ స్పందన సరిగ్గా లేదని రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్ల సంఘం రాష్ట్ర కార్యదర్శి మేరీ ఏసుపాదం తెలిపారు. తాను 34 ఏళ్ల పాటు విద్యా రంగంలో వివిధ హోదాలలో సేవలందించానని పలుమార్లు ఉత్తమ అవార్డులు అందుకున్నానని కానీ ఉద్యోగ విరమణ అనంతరం పెన్షన్ బకాయిలు చెల్లించకుండా ఇబ్బందులు పెడుతుందని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. పెన్షన్ బకాయిలు రాక పింఛన్‌దారుల కుటుంబాలు తీవ్ర ఆవేదనకు గురవుతున్నాయని ఆమె తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వాన్ని స్తంభింపజేసే రీతిలో పెన్షనర్లు ఆందోళనకు సిద్ధం కావాలని ఆమె తెలిపారు.

### ధర్నాను జయప్రదం చేయండి : పరిశ పుల్లయ్య



రాష్ట్ర ప్రభుత్వం పెన్షన్‌దారుల పట్ల వ్యవహరిస్తున్న నిర్లక్ష్య వైఖరికి నిరసనగా జరిగే ఆందోళనను జయప్రదం చేయాలని రాష్ట్ర ప్రభుత్వ పెన్షన్‌దారుల సంఘం (ఎస్‌జిపిఏటి) ఖమ్మం జిల్లా అధ్యక్షులు పరిశ పుల్లయ్య పెన్షనర్లకు విజ్ఞప్తి చేశారు. 17న హైదరాబాద్‌లోని ఇందిరాపార్కులో జరిగే ధర్నాకు పెద్ద ఎత్తున తరలి రావాలన్నారు. అనేక ఏళ్ల పాటు ప్రభుత్వ ఉద్యోగులుగా సేవలందించి ఉద్యోగ విరమణ పొందిన వారి పట్ల ప్రభుత్వం అనుసరిస్తున్న వైఖరి సరైనది కాదని పెన్షనర్ల ఇబ్బందులను చూసైనా ప్రభుత్వం స్పందించకపోవడం శోచనీయమన్నారు. ఆందోళనలతోనే ఈ సమస్యకు పరిష్కారం అవుతుందని పుల్లయ్య కోరారు.

# కమ్మ వారు అభివృద్ధిని కాంక్షిస్తారు..





**ప్రజాపక్షం/ఖమ్మం :** కమ్మ వారు ఎక్కడున్న అభివృద్ధిని కాంక్షిస్తారని రాష్ట్ర వ్యవసాయ, సహకార శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. కమ్మ వారు వ్యవసాయమే పునాదిగా పనిచేస్తూ రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేశారని ఆయన తెలిపారు. ఆదివారం కమ్మ సేవా సంఘం ఖమ్మం వారి ఆధ్వర్యంలో స్థానిక చెరుకూరి వారి మామిడి తోటలో కమ్మ వన భోజనాల కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. వేలాది మంది ఈ కార్యక్రమానికి తరలి రాగా ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ప్రత్యేకంగా అలరించిన పూజా మండపం దేవాలయ వాతావరణాన్ని ప్రతిభింభించింది. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధి, సాగు విస్తరణతో పాటు సామాజిక సేవా కార్యక్రమాల్లో కమ్మ వారి పాత్ర ప్రముఖమైందన్నారు. ఏ దేశంలో ఉన్నా ఎక్కడ ఉన్నా తమ శక్తిని చూపించి ప్రతిభను చాటుతూ ఆ ప్రాంత, ఆ సంస్థల అభివృద్ధికి కృషి

-వ్యవసాయమే పునాదిగా ఎదుగుదల
-మంత్రి తుమ్మల నాగేశ్వరరావు
-ఘనంగా కమ్మ వారి వన భోజనాలు
-అలరించిన ఫోటో ప్రదర్శన- సాంస్కృతిక కార్యక్రమాలు



చేశారన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఎల్‌సి తాతా మధు మాట్లాడుతూ వ్యవసాయ రంగం నుంచి ఐటి రంగం వరకు ప్రతి దానిలోనూ కమ్మ వారి ముద్ర స్పష్టంగా కనిపిస్తుందన్నారు. కష్టాన్ని నమ్ముకోవడమే కమ్మ కుల లక్షణమని అదే ఈ వర్గాన్ని ముందుకు నడుపుతుందన్నారు. మాజీ ఎంఎల్‌సి పోట్ల నాగేశ్వరరావు, మాజీ ఎంఎల్‌ఎ కొండబాల కోటేశ్వరరావు, టిజివో రాష్ట్ర అధ్యక్షులు ఏలూరి శ్రీనివాసరావు, టిడిపి రాష్ట్ర నాయకులు వాసిరెడ్డి రామనాథం, కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు పువ్వాళ్ల దుర్గాప్రసాద్, బిజెపి జిల్లా అధ్యక్షులు కోటేశ్వరరావు తదితరులు హాజరై ప్రసంగించారు. ఎన్‌టిఆర్ ఫోటో గ్యాలరీ ఆకట్టుకుంది. వన సమారాధనలో నిర్వహించిన రుద్రాభిషేకం, దీపారాధన, వన పూజలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. సాంస్కృతిక కార్యక్రమాలు, మహిళల కోలాటాలు ఆహుతులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో కమ్మ మహాజన సంఘం అధ్యక్షులు కొల్లు రఘు సత్యనారాయణ, కార్యదర్శి చావా రాము, బాధ్యులు కర్నాటి రమాదేవి, వజ్జా శ్రీనివాసరావు, తుళ్లూరి నిర్మల కుమారి, మోత్కూరి సత్యనారాయణ, తుమ్మలపల్లి నాగేశ్వరరావు, తాళ్లూరి మురళికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# నేడు జిల్లాలో కవిత పర్యటన



**ప్రజాపక్షం/ఖమ్మం :** తెలంగాణ రాష్ట్ర జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత జాగృతి జనం బాటలో భాగంగా సోమవారం ఖమ్మం జిల్లాలో పర్యటించనున్నారు. ఆదివారం సాయంత్రం శాతవాహన ఎక్స్‌ప్రెస్‌లో సికింద్రాబాద్ నుంచి మధిరకు చేరుకున్న కవిత సోమవారం ఉదయం ఎర్రుపాలెం మండలం జమలాపురంలోని వెంకటేశ్వర స్వామిని దర్శించుకుంటారు. అక్కడి నుంచి మధిర చేరుకుని స్థానిక కార్యక్రమాల్లో పాల్గొంటారు. అక్కడి నుంచి సత్తుపల్లి చేరుకుని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిని, సింగరేణి గనులను సందర్శిస్తారు. సత్తుపల్లి నుంచి వైరా చేరుకుని వైరాలో కూరగాయల మార్కెట్‌ను సందర్శించిన అనంతరం సాయంత్రం ఆరు గంటలకు ఖమ్మంలో అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పించి ఆ తర్వాత అమరవీరుల స్తూపం వద్ద నివాళులర్పిస్తారు. పెవిలియన్ మైదానం పక్కన గల గ్రంథాలయంలో యువతతో సమావేశమవుతారు.

# ఘనంగా విశ్వకర్మ ఉద్యోగుల వన సమారాధన



**ప్రజాపక్షం/ ఖమ్మం :** విశ్వకర్మ ఉద్యోగుల వన సమారాధన ఆదివారం ఘనంగా నిర్వహించారు. చెరుకూరి వారి మామిడి తోటలో జరిగిన ఈ వేడుకల్లో విశ్వకర్మ బంధువులు పెద్ద ఎత్తున తరలి వచ్చారు. ఈ సందర్భంగా వివిధ రంగాల్లో సేవలు అందిస్తున్న పలువురు విశ్వకర్మ ప్రముఖులను సన్మానించారు. ప్రకృతి వైద్య సేవలో ఉన్న రామ్మడుగు వీరభద్రాచారి దంపతులను, సీనియర్ జర్నలిస్టు జనార్థనాచారి దంపతులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సంఘం బాధ్యులు పాపాచారి, గురుబ్రహ్మం, వెంకటేశ్వరరావు, ఆదిశేషు, నర్సింహాచార్యా స్వామి, కిరీటి, నాగలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.